నవతెలంగాణ
మెదక్
1
గురువారం | 10 ఏప్రిల్ 2025 | www.navatelangana.com

## డంపింగ్ యార్డ్ ఏర్పాటును ఉపసంహరించుకోవాలి



**నవతెలంగాణ-గుమ్మడిదల**

గుమ్మడిదల మండలం నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ అటవీ పరిసర ప్రాంతాల్లో పచ్చని అటవి గర్భాన డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం పర్యావరణ పరిరక్షణను కలుషితం చేయడమే.. దీని పట్ల వ్యతిరేకంగా చేస్తున్నా నిరవధిక సమ్మెలు బుధవారం 67 రోజులకు చేరాయి. ఈ సందర్భంగా సమ్మెలో పాల్గొన్నావారు మాట్లాడుతూ..నిరవధిక సమ్మెలు కొనసాగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం, రైతులు ప్రజలు తమ గోడు వినడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తుశారు. పచ్చని పల్లె వాతావరణం అడవితల్లి గర్భంలో డంపుయార్డును ఏర్పాటు చేయడం దారుణమన్నారు. ప్రభుత్వ అధికారులు ఎవ్వరు కూడా స్పందించకపోవడం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల మనోభావాలను పర్యటనలోకి తీసుకొని డంపింగ్ యార్డ్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో యువత స్వచ్ఛందంగా వెళ్లి డంపింగ్ యార్డ్ నిర్మాణం పనులను కూల్చివేస్తామని హెచ్చరించారు. రాంకీ సంస్థ యాజమాన్యం వెంటనే డంపింగ్ యార్డ్ నిర్మాణం పనులను ఆపి, అటవీ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి వ్యవసాయ ఆధారిత ప్రాంతాన్ని కాపాడాలని కోరారు.

## ఫూలే జయంతి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- కలెక్టర్ క్రాంతి వల్లూరు




**నవతెలంగాణ-సంగారెడ్డి**

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా ఫూలే 199వ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11న శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయం ప్రక్కన ఉన్న మహాత్మా జ్యోతిబా ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన జయంతిని ఘనంగా జరిపేలా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వివరించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు, యువత, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, జయంతిని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

## 10న ఆత్మ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం

**నవతెలంగాణ- జోగిపేట**

జోగిపేట ఆత్మ కమిటీ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈనెల 10న ఉంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి క్యాంపు కార్యాలయ వర్గాలు బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నాయి. ప్రమాణ స్వీకార కార్యక్రమం చౌటకూరు మండలం ఎంఎస్ ఫంక్షన్ హాల్, తాడ్ దాస్ పల్లి ఎక్స్ రోడ్ వద్ద ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## కేజీబీవీ పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు



**నవతెలంగాణ-సదాశివపేట**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం బుధవారం కేజీబీవీ పాఠశాల సదాశివపేట, నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో బి. రమేష్ మాట్లాడుతూ.. పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గృహ హింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగహన కలిగి ఉండాలన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత స్థానంలో ఎదగాలన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాల్లో ఉచిత న్యాయ సాయం అందిస్తామన్నారు. ఏదైనా న్యాయ సాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు అని తెలిపారు.


## గ్యాస్ సిలిండర్ ధర వెంటనే తగ్గించాలి: సీపీఐ



**నవతెలంగాణ-సదాశివపేట**

ఎన్డీఏ ఎల్పీజీ సిలండంపై ఏకంగా రూ.50లు పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ తో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాజుద్దీన్ మాట్లాడుతూ.. మోదీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా ఆచరణకు నోచుకోలేదన్నారు. పైగా ఏకంగా ఎల్పీజీ సిలిండర్‌పై రూ.50 లు పెంచడం నిజంగా సిగ్గుచేటన్నారు. ధర పెంపుతో పేద మధ్యతరగతి ప్రజలపై మరింత భారం పడనుందన్నారు. ములిగే నక్కపై తాటికాయపడినట్లు కేంద్రం వ్యవహరిస్తుందన్నారు. మరో పక్క అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ అయిల్ తగ్గినాయి. అయితే దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గాలి. కానీ దీనికి పూర్తిగా విరుద్ధంగా మోడీ ధరలను పెంచుతున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి షఫీ, రజినీ, సాదిక్ అలీ, లింగం, మైబెల్లి, ఏం రమేష్, శ్రామిమిక మహిళా కార్యదర్శి అనుసుజ, రైతు మహిళా కార్యదర్శి బుజ్జమ్మ, తస్లీమ్, రాజమ్మ శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం



**నవతెలంగాణ-జహీరాబాద్**

జాతీయ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి విభాగమైన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ డా. ఉజ్వల్ రెడ్డి నివాసంలో బుధవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా. సిద్ధం ఉజ్వల్ రెడ్డి హాజరయ్యారు. కేక్ కట్ చేసి ఎన్ఎస్‌యూఐ విద్యార్థి నాయకులు కేకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ ముబీన్, జహీరాబాద్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, అశ్విన్ పాటిల్, అక్బర్, ఇమామ్ పటేల్, నిజాం, శ్రీకాంత్ రెడ్డి, ప్రమోద్ , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.


## సర్టిఫికెట్లు త్వరగా జారీ చేయాలి: డివైఎఫ్ఐ



**నవతెలంగాణ-జహీరాబాద్**

కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలను ఇవ్వడంలో అధికారులు ఆలస్యం చేయడంతో యువతకు తీవ్ర ఇబ్బంది జరుగుతుందని, దీంతో ఆ ధ్రువీకరణ పత్రాలను త్వరగా జారీ చేయాలని డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు దుర్గ ప్రసాద్ శ్రీకాకుళం అన్నారు. బుధవారం కులం, ఆదాయం, నివాసం, ఇతర ధ్రువపత్రాలు తొందరగా జారీ చేయాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జహీరాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటున్న కులం, ఆదాయం, నివాస, ఇతర ధ్రువపత్రాలు ఆలస్యంగా వస్తున్నాయని దీంతో రాజీవ్ యువ వికాస్ స్కీమ్, ఇతర వాటికోసం అప్లై చేసుకునే వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాటిని త్వరగా ఇవ్వాలన్నారు లేనియెడల ఆందోళన జరుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుల్జారాం, రవి, తదితరులు పాల్గొన్నారు.


## అంబేద్కర్ జయంతి మహా ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ



**నవతెలంగాణ-సంగారెడ్డి**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా అంబేద్కర్ మహా ర్యాలీ 14న సాయంత్రం 5గంటల పీఎస్ఆర్ గార్డెన్ నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ వరకు పెద్ద ఎత్తున కొనసాగుతుందనికి దానికి సంబంధించిన కరపత్రాన్ని బుధవారం అంబేద్కర్ భవన్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మెన్ అనంతయ్య, వైస్ చైర్మెన్లు పల్లె సంజీవయ్య, కొండాపురం జగన్, దుర్గాప్రసాద్, బైండ్ల అశోక్, విజయరావులు మాట్లాడుతూ.. అంబేద్కర్ మహా ర్యాలీ జయప్రదం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు ర్యాలీలో పాల్గొనాలన్నారు. అంబేద్కర్ చేసిన త్యాగాలు, కృషి అందరికీ తెలిసే విధంగా ఈ ర్యాలీ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నందకిషోర్, జెల్ల సురేష్, నాగరాజ్, హనుమంతు, సునీల్, ఉదయ్, మోహన్ రాజు, సదానందం, పురుషోత్తం, రవి, రాజు తదితరులు ఉన్నారు.

## పాఠశాలను సందర్శించిన ఎంపీడీఓ



**నవతెలంగాణ-మనూర్**

నాగల్గిద్దా మండలం లోని ఇరకపల్లి ప్రభుత్వం పాఠశాలను బుధవారం ఎంపీడీఓ మహేష్ కుమార్ సందర్శించారు. సందర్భనలో పిల్లల హాజరు, ఉపాధ్యాయులు విధుల వివారాలను తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం, పిల్లల విద్య బోధన తదితర విషయాలు తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు నిర్మాణం కొరకు ఎంపీడీఓ మహేష్ కుమార్ నిర్దేశం చేసినారు. బుధవారం ఇరకపల్లి గ్రామంలో అర్హులైన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాకొనే లబ్ధిదారులకు ముగ్గులు వేయించారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మాణం జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విఠల్ రావ్ పాటిల్ గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పస్తుల్లో పంచాయతీ కార్మికులు



- 2025 జనవరి నుండి ప్రభుత్వమే జీతాలిస్తుందని హామీ
- నాలుగు నెలలు గడిచినా గ్రీన్ ఛానల్ ద్వారా అమలుకు నోచని జీతాలు
- ఆరు నెలలుగా జీతాలివ్వక...వెట్టి చేయిస్తున్న ప్రభుత్వం
- ఎస్‌టీఓలలో మూలుగుతున్న బకాయి వేతన చెక్కులు
- పంచాయతీ సిబ్బందిని కూడా రెండో పీఆర్సీ పరిధిలోకి తీసుకోవాలి
- 51 జీవోను రద్దు చేసి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి
- పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం సమ్మె బాట
- ఇప్పటికే ఎంపీడీఓలకు సమ్మె నోటీసుల అందజేత

**నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి**

పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయన్నా... తాగునీరు క్రమం తప్పకుండా అందుతున్నా... ఊరంతా శుభ్రంగా పచ్చగా ఉందన్నా... మట్టిలో మగ్గి వెట్టి చేస్తున్న పంచాయతీ కార్మికుల శ్రమ ఫలితమే. అలాంటి కార్మికులకు పాలకులు అందంగా 'మల్టీ పర్పస్ వర్కర్స్' అని పేరు పెట్టారు తప్ప జీతభత్యాలివ్వట్లేదు. ఉద్యోగులుగా గుర్తించడంలేదు. ఏ సదుపాయాలకు నోచుకోవడంలేదు. కనీసం చేసిన కష్టానికిచ్చే కొద్దిపాటి జీతాలైనా నెలనెలా ఇవ్వట్లేదు. ఆరేడు నెలలుగా జీతాల్లేక పస్తులుండి పంచాయతీ కార్మికులు పని చేస్తున్నారు. 2025 జనవరి నుండి గ్రీన్ ఛానల్ ద్వారా జీపీ కార్మికులకు ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తుందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నెరవేరలేదు. ఆరు నెలల వేతన బకాయిలు చెల్లించట్లేదు. అందుకే పెండింగ్‌లో ఉన్న సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) సమ్మె బాట పట్టనుంది. ఈ నెల రెండో వారంలో సమ్మెకెళ్తామని ఇప్పటికే ఎంపీడీఓలకు సమ్మె నోటీసులిచ్చారు.

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం కింద 8 వేల మంది వరకు కార్మికులు పని చేస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో 499, మెదక్ జిల్లాలో 469, సంగారెడ్డి జిల్లాలో 613 వరకు గ్రామ పంచాయతీలున్నాయి. సంగారెడ్డి జిల్లాలోనే ఇటీవల మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాల్లోని కార్మికులతో కలిపి మొత్తం 3330 మంది కార్మికులున్నాయి. మల్టీ పర్పస్ విధానం పేరిట కార్మికులతో వెట్టి చేయిస్తున్నారు. పరిసరాల పరిశుభ్రత, నీటి సరఫరా, స్కూల్స్, వీధులు, రోడ్ల శుభ్రత, మురుగు కాల్వల శుభ్రత, చెట్లు చెదారం తొలగింపు, కళేభరాల ఎత్తివేతతో పాటు నర్సరీల పెంపకం, మొక్కల సంరక్షణ, ట్రాక్టర్ తోలకం వంటి అనేక పనులు చేయిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రాత్రింబవళ్లు కష్టపడుతున్న పంచాయతీ కార్మికులకు నెల నెలా ఇవ్వాల్సిన జీతాల్ని మాత్రం ఇవ్వని పరిస్థితి ఉంది. గ్రామ పంచాయతీల పాలక వర్గం పదవి కాలం ముగిసి ఏడాది దాటింది. ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు జీపీలకు నిధులు రావడలేదన్న నెపంతో జీతాలివ్వకుండా పెండింగ్ పెట్టారు. కార్మికులు కొట్లాడితే విడుదల చేసిన నిధుల్ని సైతం దారి మళ్లించడం వల్ల ఎస్‌టీఓలో వేసిన వేతన బకాయిల చెకులు క్లియర్ కాకుండా మూలుగుతున్నాయి. 2025 జనవరి నుండి పంచాయతీ కార్మికులకు కూడా గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం నేరుగా జీతాలు చెల్లిస్తుందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఇంత వరకు అమలుకు నోచలేదు. ఆరేడు నెలల జీతాలు అందకపోవడంతో కార్మికులు పూట గడవక పస్తులుండి పనులు చేస్తున్నారు.

### పరిష్కారానికి నోచని సమస్యలు



గ్రామ పంచాయతీ కార్మికులెదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంలేదు. గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలే కాకుండా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కూడా నీటి మూటలే అవుతున్నాయి. 2025 జనవరి నుండి పంచాయతీ కార్మికులకు కూడా ప్రభుత్వమే గ్రీన్ ఛానల్ ద్వారా నెల నెలా జీతాలు చెల్లిస్తుందని చెప్పిన మాట ఆచరణకు నోచట్లేదు. జీవో నెంబర్ 51ని సవరించి మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి పాత కేటరిగి పద్ధతిని కొనసాగించాలని కార్మికులు కోరుతున్నారు. కార్మికుల్ని పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని పోరాడుతున్నారు. 2వ పీఆర్సీని వర్తింప చేసి ప్రస్తుతం ఇస్తున్న వేతనాలను రూ.18000లకు పెంచాలని, రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని కోరుతున్నారు. గత సంవత్సరంలో పెండింగ్‌లో ఉన్న 6 నెలల వేతనాల్ని చెల్లించాలని కార్మికులు ఆందోళన చేసిన ఫలితంగా 2024 డిసెంబర్ 19న రూ.149 కోట్ల నిధుల్ని కేటాయించారు. ఆ మొత్తాన్ని కార్మికుల బకాయి వేతనాలకు మాత్రమే ఖర్చు చేయాలి. జీపీలకు నిధులు విడుదల కావడంతో కార్యదర్శులు కార్మికుల బకాయి వేతనల చెల్లింపు కోసం చెక్కుల్ని ఎస్‌టీఓల్లో 2024 డిసెంబర్‌లో జమ చేయగా ఇప్పటి వరకు కార్మికులకు జీతాలు జమ కాలేదు. 2025 జనవరి నుండి కూడా వేతనాలు అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కార్మికుల వేతన బడ్జెట్‌ను కేటాయించాల్సి ఉన్నా 2025-26 బడ్జెట్‌లో ఆ మేరకు కేటాయింపులు చేయలేదు.

### పలు డిమాండ్లతో సమ్మె నోటీసులు:కొత్తగొల్ల దశరథ, తెలంగాణ జీపీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి

పెండింగ్‌లో ఉన్న సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో సమ్మెకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో పలు మండలాల్లో యూనియన్ నాయకులు ఎంపీడీఓలకు సమ్మె నోటీసులు అందజేశారు. బుధవారం రాయికోడ్, సదాశివపేట ఎంపీడీఓలకు నోటీసులిచ్చారు. ఈ నెల 19 తర్వాత ఏ రోజు నుండైనా పంచాయతీ కార్మికులు సమ్మె పోరాటానికి దిగే అవకాశముందని యూనియన్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి కొత్తగొల్ల దశరథ తెలిపారు. పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని, 2వ పీఆర్సీ వర్తింప చేయాలని కోరుతున్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలి. అర్హులైన సిబ్బందికి ప్రమోషన్లు కల్పించాలి. జీవో 51 రద్దు చేయాలి. ఉదోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, ఇన్సూరెన్స్, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించాలి. ఆన్‌లైన్‌లో నమోదు కాని కార్మికుల పేర్లు నమోదు చేయాలి. పంచాయతీ అవసరాల మేరకు సిబ్బందిని పెంచాలి. కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, స్థలాలు కేటాయించాలి. అనారోగ్యానికి గురై చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి. గుర్తింపు కార్డులివ్వాలి.

## గోల్డెన్ జూబ్లీ వైపునకు ఐక్యతగా కొనసాగుదాం..

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు




**నవతెలంగాణ-పటాన్‌చెరు**

గత చారిత్రిక విజయాల పునాదిగా గోల్డెన్ జూబ్లీ వైపునకు ఐక్యతగా ముందుకు కొనసాగుదామని శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు కార్మికులకు పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో 1985 ఏప్రిల్ 9న సీఐటీయూ అనుబంధంగా స్థాపించిన శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ 40 వ వార్షికోత్సవాన్ని బుధవారం పరిశ్రమలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చుక్క రాములు హాజరై యూనియన్ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1985 ఏప్రిల్ 09న సీఐటీయూ అనుబంధంగా స్థాపించిన శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ (పూర్వపు విడియా ఎంప్లాయిస్ యూనియ న్)ను 40 ఏండ్ల పాటు ఐక్యంగా నిలబెట్టుకుంటూ అనేక అద్భుత విజయాలు సాదించి 14 వేతన ఒప్పందాలు ద్వారా కార్మిక సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసిందన్నారు. అనేక ఒడిదుడుకులు ఎదురైనా చైతన్యవంతులైన కార్మికవర్గం యూనియన్ ఐక్యతను 40 ఏండ్లపాటు కాపాడుకుంటూ నేడు 40వ వార్షికోత్సవం నిర్వహించుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. ఒక సామాజిక స్పృహ ఉన్న కార్మిక సంఘంగా ఎస్ఈయూ చరిత్ర సృష్టించిందన్నారు. ఈ నెల 13న ఆదివారం కర్దనూర్ జెపి కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించే 40వ వార్షికోత్సవ ముగింపు సభను జయప్రదం చెయ్యాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సీనియర్ కార్మికులు ఒక్కొక్కరు రిటైర్మెంట్ అవుతూ కొత్తతరం కార్మికులు వస్తున్న నేడు మారిన పరిస్థితుల్లో గత విజయాల పునాదిగా మరింత ఐక్యతతో 50వ వార్షికోత్సవం(గోల్డెన్ జూబ్లీ) వైపునకు మన ప్రయాణం సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం 40 వ వార్షికోత్సవ కార్యక్ర మాలలో భాగంగా ఏడాది పొడవునా నిర్వహించిన వాలీబాల్, క్రికెట్, చెస్, క్యారమ్స్, వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శాండ్విక్ యూనియన్ నాయకులు పి.పాండురంగారెడ్డి, ఎమ్. మనోహర్, ఎ. వీరరావు, సదాశివరెడ్డి, కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

## సముద్ర తరంగాల అస్థిరతలపై అధ్యయనం

- బ్రిటన్ నిపుణుడు డాక్టర్ అనిర్బన్ గుహ




**నవతెలంగాణ-పటాన్‌చెరు**

సముద్ర తరంగాల అస్థిరతలపై చేసిన పరిశోధన, అధ్యయనాంశాలను బ్రిటల్ డండీ విశ్వవిద్యాలయంలో పర్యావరణ ద్రవ మెకానిక్స్‌లో సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ అనిర్బన్ గుహ వెల్లడించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'సముద్ర తరంగాల అస్థిరతల'పై బుధవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఆయన ఉపన్యాసంలో.. సముద్ర పొరల్లో పదునైన సాంద్రత పొరలు, వాటి సుదూర అనువర్తనాల లోతైన అన్వేషణను సదస్యులతో పంచుకున్నారు. ప్రపంచ సముద్ర నమూనాలను మెరుగుపరచడంలో, వాతావరణ అంచనాలను మెరుగుపరచడంలో, జలాంతర్గామి నావిగేషన్, ఆఫ్‌షోర్ నిర్మాణాల కోసం వేవ్ లోడింగ్ విశ్లేషణలో వాటి ఔచిత్యాన్ని ఆయన నొక్కి చెప్పారు. డాక్టర్ గుహ క్లాసికల్ లీనియర్ స్టెబిలిటీ సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించారు. సాంప్రదాయ సాధనాలు కొన్ని సందర్భాల్లో ఎందుకు లోపభూయిష్టంగా ఉండవచ్చో వివరించారు. ప్రవాహం ప్రారంభంలో కొన్ని పరిస్థితుల్లో స్థిరంగా కనిపించినప్పటికీ, అది ఘాతాంక పెరుగుదల ద్వారా అస్థిరతలోకి మారగలదని పేర్కొన్నారు. అయితే దీనిని ఇప్పుడు మెరుగైన ఖచ్చితత్వంతో అంచనా వేయవచ్చన్నారు. తరంగ-ఆధారిత అస్థిరతలు ఎక్కువగా అభివృద్ధి చెందే అవకాశం ఉన్న క్లిష్టమైన పొడవు ప్రమాణాలను గుర్తించడంలో పరిశోధన కొత్త అంతర్దృష్టులను అందిస్తోందన్నారు. తొలుత, ప్రొఫెసర్ టీ.ఎం.నాయుడు అతిథిని స్వాగతించి, సదస్యులకు పరిచయం చేశారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, ఇతర అధ్యాపకులతో కలిసి డాక్టర్ గుహను దుశ్శాలువ, జ్ఞాపికలను ఇచ్చి సత్కరించారు. కాగా, ఈ అతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని డాక్టర్ లిమా బిశ్వాస్, డాక్టర్ వి.కామేశ్వర శ్రీధర్ సమన్వయం చేశారు. ఈ ఉపన్యాసం అధ్యాపకులను ద్రవ డైనమిక్స్, పర్యావరణ శాస్త్రంలో అత్యాధునిక పరిశోధనలకు పురిగొలిపింది.

## మహనీయుల జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

- ప్రజాసంఘాల ఐక్యవేదిక



**నవతెలంగాణ-జోగిపేట**

ఏప్రిల్ నెలలో జరిగే మహనీయులు ఏప్రిల్ 11న మహాత్మజ్యోతిరావు పూలే, ఏప్రిల్ 14న భారతరత్న డాక్టర్ బాబా అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మహనీయుల ఆశయాలు కొనసాగాలని వారి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఈనెల 14న జోగిపేటలో జరిగే భారీ ర్యాలీని జయప్రదం చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు అన్నారు. బుధవారం వారు స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. సామాజిక సంఘకర్త మహాత్మ జ్యోతిరావు పూలే, ప్రపంచ మేధావి బడుగు బలహీనవర్గాల ఆశ జ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతులను జయప్రదం కోసం ప్రజాసంఘాల ఐక్యవేదిక ను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఏ. మల్లేశం, డి. విద్యాసాగర్, అనిల్, కరుణాకర్, పోచయ్య, తుడుం యాదయ్య, దుర్గయ్య, ప్రసాద్, అశోక్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ది సాగు భాష.. రేవంత్ రెడ్డిది చావు భాష

- కేసీఆర్ తెలంగాణను నిలబెట్టిండు, రేవంత్ రెడ్డి పడగొట్టిండు
- ఈనెల 27న బీఆర్ఎస్ పార్టీ వరంగల్ సభను జయప్రదం చేయండి
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు




**నవతెలంగాణ-పటాన్‌చెరు**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ది సాగు భాష అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది చావు భాష అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. బుధవారం భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గం కోఆర్డినేటర్‌గా నియమించిన సందర్భంగా బీరంగూడ స్వగృహం నుండి రుద్రారం గణేష్ గడ్డ సిద్ది గణపతి దేవాలయం వరకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులతో కలిసి బుధవారం ఉదయం పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హరీశ్‌రావు, సింధు ఆదర్శ్ రెడ్డిలతో కలిసి సిద్ధి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదల స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రమంతా బీఆర్ఎస్ వైపు చూస్తున్నదన్నారు. ఏడాది పాలనలో ప్రజలకు పాలేవో నీళ్ళేవో అర్థం అయిపోయిందన్నారు. రేవంత్ రెడ్డివి మాటలు తప్ప చేతలు లేవు అన్నది ప్రజలకు అర్థమయిపోయిందన్నారు. మేము వస్తే ఫార్మాసిటీ భూములన్ని రైతులకు తిరిగి ఇచ్చేస్తామన్నారు. ఇప్పుడేమో 16 వేల ఎకరాలు ఫార్మా సిటీ కోసం స్వీకరిస్తామని ప్రకటించారని తెలిపారు. రేవంత్ రెడ్డి వచ్చినాక 58, 59 జీవో బందు పెట్టిండు, పైసలు కట్టినోళ్లకు కూడా పట్టాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. మొన్న అగ్రికల్చర్ యూనివర్సిటీలో 100 ఎకరాల భూమి తీసుకొని అక్కడ చెట్లని నరికేసిండు, నిన్న హెచ్‌సీయు భూముల్లో 400 ఎకరాల అడవుల్లోనూ నరికి మూగజీవుల పాపం కట్టుకున్నాడు. ఏం పాపం చేశాయని మూగజీవాల ఉసురు పోసుకుంటున్నావు రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయిందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి, హెూంమంత్రి రేవంత్ రెడ్డి కేసులు పెడితే ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించుకుంటాడట, ఇదేమి రాజ్యం, తోక కుక్క నాడిస్తున్నదా, కుక్క తోక నాడిస్తున్నదా అర్థం కావడం లేదన్నారు. పటాన్ చెరు ఇండస్ట్రియల్ ఏరియాలో వారానికి రెండు రోజులు పవర్ హాలిడే ఇచ్చేదాన్ని, కేసీఆర్ వచ్చాక పవర్ హాలిడేలు ఎత్తేసి 24 గంటలు నాణ్యమైన విద్యుత్ ఇచ్చామన్నారు. పార్టీ కొరకు కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుందని తెలిపారు. ఏప్రిల్ 27 వరంగల్ మహాసభను విజయవంతం చేయాలని, పటాన్ చెరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నాయకులు మధుసూదన చారి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు మల్లేపల్లి సోమిరెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకటేశం గౌడ్, శ్రీధర్ చారి, పృథ్వీరాజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తక్షణమే తగ్గించాలి

- పెట్టుబడిదారులపై ప్రేమ చూపిస్తున్న కేంద్ర ప్రభుత్వం
- పెరిగిన ధరలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

**నవతెలంగాణ-జహీరాబాద్**

కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు కేవలం పెద్దలకు మాత్రమే మేలు చేస్తూ బడా బాబుల లాభాల కోసం పేద ప్రజలపై భారాల మోపుతుందని అందులో భాగంగానే గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిందని వాటిని తక్షణమే తగ్గించాలని సీపీఐ(ఎం) జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్. మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలను నిరసిస్తూ బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కేవలం పెట్టుబడుదారులు పారిశ్రామికవేత్తలకు, బడాబాబులకు అనుకూలంగా వాళ్ళ లాభాల కోసం పనిచేస్తుందన్నారు. ప్రజల సమస్యలు పట్టించుకోకుండా ప్రజల అవసరాలు తీర్చకుండా ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. కేవలం కొంతమంది ప్రయోజనాలకు పని చేయడం సరైన పద్ధతి కాదన్నారు. తక్షణమే తీరు మార్చుకోని పెంచిన ధరలను తగ్గించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కొడి నర్సింలు, సలీం, దుర్గాప్రసాద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-కొండాపూర్**

మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని,పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని సీపీఐ(ఎం) కొండాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.రాజయ్య మాట్లాడుతూ... పేద మధ్య తరగతి ప్రజలపై భారం వెయ్యొద్దు. వంట గ్యాస్ ధరలపై కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే తగ్గించాలన్నారు. ఇప్పటికే పేద ప్రజలు మధ్యతరగతి ప్రజలు నిత్యవసర వస్తువుల ధరలు పెంచి మోయలేని భారము కేంద్ర ప్రభుత్వం ప్రజల పైన మోపి వంటగ్యాస్ పై రూ.50ల పెంచడం దారుణమన్నారు. మోడీ ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలను ఉపసంహరించుకోవాలని దీని కోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలన్నారు. బీజేపీ ప్రభుత్వం అన్ని రకాల సరుకుల వస్తువుల ధరలు విపరీతంగా పెంచింది. అధికారంలోనికి వచ్చినప్పటి నుంచి గ్యాస్ సిలిండర్ ధరలు 130.57 శాతం పెంచడంతోపాటు సబ్సిడీని కూడా తగ్గించుకుంటూ వచ్చిందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రాయితీ లిస్తు రాష్ట్రంలోని వినియోగదారులపై సంవత్సరానికి రూ.100 కోట్ల భారం మోపుతుందన్నారు. ధరలను వెంటనే తగ్గించి, పేద ప్రజలకు భారం పడకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బి.వెంకన్న జి నర్సింలు, ఏ.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-మెదక్ డెస్క్**

పెంచిన గ్యాస్ ధరలు, నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని బుధవారం నారాయణఖేడ్ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ వద్ద సిలిండర్‌తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలు రోజువారీగా వాడే నిత్యవసర సరుకులు వంట నూనె డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారం వేస్తుందన్నారు. దీంతో నిత్యవసర సరుకులు కొనలేక సామాన్యమైన ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల సమస్యలు పట్టించుకోకుండా ప్రజలపై భారం వేస్తూ బడా కార్పొరేటు వాళ్లకు వత్తాసు పలుకుతుందన్నారు. దీనికి నిదర్శనం ధరలే అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పై రూ.50లు పెంచడం సరైంది కాదన్నారు. పెంచినటువంటి ధరలను వెంటనే తగ్గించాలని, లేదంటే ప్రజలను ఐక్యం చేసి నిత్యవసర సర్కుల ధరలపై ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సంతోష్, కాన్సిరాం, కోటారి నర్సింలు, గణపతి, కృష్ణ, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.





## నూతన నాయబ్ తహసీల్దారుగా కరుణాకర్‌రావు



**నవతెలంగాణ-ఝరాసంగం**

ఝరాసంగం మండల నూతన నాయబ్ తహసీల్దార్‌గా బుధవారం కరుణాకర్ రావు బాధ్యతలను స్వీకరించారు. గతంలో సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల నాయబ్ తహసీల్దారుగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం ఝరాసంగం నాయబ్ తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న యాసీన్ ఖాన్ నిజాంపేట్ మండలానికి బదిలీపై వెళ్లారు. నూతన నాయబ్ తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ.. రెవెన్యూపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అంతకు ముందు కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వట్‌పల్లి ఉప తహసీల్దారుగా చంద్రశేఖర్



**నవతెలంగాణ-మెదక్‌డెస్క్**

వట్‌పల్లి ఉప తహసీల్దారుగా చంద్రశేఖర్ బుధ వారం బాధ్యతలు స్వీకరించారు. వట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన శంబీరెడ్డి జోగిపేట ఆందోల్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. జోగుపేట తహసీల్దార్ కార్యాలయంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న చంద్రశేఖర్ వట్‌పల్లి ఉపతహసీల్దారుగా బదిలీపై వచ్చారు.

## అంగన్వాడీ భవనం మరమ్మతులకు నిధులు మంజూరి



**నవతెలంగాణ-మెదక్‌డెస్క్**

వట్‌పల్లి మండలంలోని ఉసిరిక పల్లి గ్రామంలో అంగన్వాడి భవనం మరమ్మత్తులు చేపట్టేందుకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలతో రూ.1.5లక్షల నిధులను మంజూరు చేసినట్లు కాంగ్రెస్ గ్రామ నాయకులు శ్రీనివాస్ తెలిపారు. బుధవారం అంగన్వాడీ భవనం నిర్మాణ, మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 30 ఏళ్ల క్రితం నిర్మించిన అంగన్వాడి భవనాలు శిథిలమై పతనావస్తులోనికి మారడంతో అంగన్వాడి కార్యకర్త స్కూల్ పిల్లలు భయం భయంగా గడుపుతున్నారు. బిల్డింగు పరిస్థితి మంత్రి దృష్టికి తీసుకుపోగా సంబంధిత అధికారులతో మాట్లాడి మరమ్మతులకు నిధులు మంజూరు చేయించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న టీ కొట్టు ప్రారంభోత్సవంలో గూడెం విక్రమ్ రెడ్డి



**నవతెలంగాణ-అమీన్‌పూర్**

కస్టమర్లకు సరైన గౌరవం అందిస్తూ.. మంచి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, ముందుకెళ్లాలని అప్పుడే వ్యాపారం దినదిన అభివృద్ధి చెందుతుందని పటాన్ చెరు నియోజకవర్గం యువ నాయకులు గూడెం విక్రమ్ రెడ్డి అన్నారు. బుధవారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన రాజన్న టీ స్టాల్ , హొటల్ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజన్న టీ స్టాల్ నిర్వాహకులు ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐలాపూర్ యువ నాయకుడు మాణిక్ యాదవ్, సందీప్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సోహెల్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న వై.నరోత్తం



**నవతెలంగాణ-జహీరాబాద్:** జహీరాబాద్ పట్టణంలోని పీవీఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన చిన్న హైదరాబాద్ గ్రామం పి.లక్ష్మణ్ కుమారుని వివాహ వేడుకలో, హెూతి.కె గదక్ తాండలో జరిగిన కిషన్ చౌహాన్ కుమార్తె వివాహ వేడుకల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం బుధవారం పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షులు బాల్‌రాజ్, ఎం.జైపాల్, వీర్ సంగప్ప పాటిల్, పి.జైపాల్, సంజీవ్, పి.మహిపాల్, ప్రభు, ఆర్.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ



**నవతెలంగాణ-మెదక్‌డెస్క్**

న్యాల్‌కల్ గ్రామంలో రేషన్ షాపు ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి భాస్కర్ రెడ్డిలు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సహకార సంఘం చైర్మెన్ సిద్ది లింగయ్య స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల కొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తిరుపతి రెడ్డి, సొసైటీ చైర్మెన్ సిద్ది లింగయ్య స్వామి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చామల జీవన్ రెడ్డి, బలరాం రెడ్డి, రత్నం, బద్రు స్వామి, శ్రీనివాస్ రెడ్డి, తదితరులున్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



**నవతెలంగాణ-మెదక్‌డెస్క్**

న్యాల్‌కల్ మండలంలోని చాల్కి, చీకురి గ్రామాలకు ఎన్ఆర్ఈజీఎస్ నుంచి విడుదలైన రూ.10 లక్షల నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులను గ్రామ నాయకులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీసీ రోడ్లతోని మారుమూల గ్రామాల అభివృద్ధి మరింత మెరుగు పడుతుందన్నారు. సీసీ రోడ్ల పనులు పలు గ్రామాల్లో వేగంగా సాగుతు.. త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు జనార్దన్ రెడ్డి, రాజేష్, దత్తు, మున్ను పటేల్, చంద్రశేఖర్, జహీర్, ఖయ్యూం, తదితరులున్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**నవతెలంగాణ-మెదక్‌డెస్క్**

మండల కేంద్రమైన కల్హేర్ గ్రామానికి చెందిన పెరుమండ్ల విట్టల్ తమ్ముడి వివాహం బుధ వారం ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి నారాయణ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాజీ ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలోమాజీ మండల కో ఆప్షన్ సభ్యులు గని, మాజీ సర్పంచ్ బాలయ్య, ఉప సర్పంచ్ సాయిలు, మాజీ ఎంపీటీసీ సంగప్ప, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరసింహ గౌడ్, గంట విట్టల్ తదితరులు, పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌కు సన్మానం



**నవతెలంగాణ-జోగిపేట**

ఆందోల్ మండల తహసిల్దార్‌గా వచ్చిన ఉమాశంకర్‌ను దళిత సంఘాల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాల మహా నాడు అధ్యక్షులు ఆందోల్ మల్లేశం, డిప్యూటి తహసీల్దార్ మధూకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మ్యాతరి కరుణాకర్, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కందిలో అక్రమ కట్టడాలు కూల్చివేత





**నవతెలంగాణ-కంది**

మండల కేంద్రం కందిలో బుధ వారం రెవెన్యూ అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, గ్రామ పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు చేయూత

**నవతెలంగాణ-మునిపల్లి:** సీఎంఆర్ ఎఫ్ నిరుపేదలకు చేయూతనందిస్తుందని రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మెన్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్‌లు అన్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 36మంది సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో వారు, ఎంపీడీఓ డాక్టర్ హరినందన్ రావుతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు సీఎం సహాయనిధి ఉన్నదని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సీఎం ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ బుర్కల పాండు, మాజీ సర్పంచ్ విఠల్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తాటిపల్లి సురేష్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



# వింత వ్యాధితో కుక్కలు మృత్యువాత.. ఆందోళనలో ప్రజలు..!



**నవతెలంగాణ-జహీరాబాద్**

ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకున్నటువంటి పెంపుడు కుక్కలు సైతం గత వారం రోజులుగా వింత వ్యాధితో మృత్యువాత చెందడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే బర్డ్ ఫ్లూ వ్యాధితో కోళ్ల మృతి చెందుతున్నాయి అన్న వార్తలు చక్కర్లు కొట్టడంతో కోళ్లను తినేందుకు నిరాకరిస్తున్న బటువంటి గ్రామస్తులు కుక్కలు ఒకేసారి మృత్యువాత పడటం పట్ల భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి మంచిగున్నటువంటి కుక్కలు ఉదయం అయ్యేసరికి కండ్లల్లో నుంచి నీళ్ల కారడంతో పాటు కండ్లు ఎర్రగా మారి అక్కడికక్కడే కొట్టుకొని ప్రాణం విడుస్తున్నాయని తెలుపుచున్నారు. గ్రామాల్లో చనిపోయిన కుక్కలను గ్రామస్తులు ఊరబయట పడవేయగా, మున్సిపాలిటీల్లో మాత్రం మున్సిపల్ అధికారులు వచ్చి తీసుకెళ్లే వరకు అక్కడే పడి ఉంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కలకు రెబెస్ వ్యాధి ఉందా లేకపోతే మరో వ్యాధితో మృతి చెందుతున్నాయా అని గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గత కొన్ని రోజుల క్రితం కర్నాటకలో కూడా ఈ విధమైన వ్యాధితోనే పిల్లులు మృతి చెందాయని సరిహద్దు ప్రాంత ప్రజలు గుసగుసలాడుకొనుచున్నారు.

### కమిషనర్ స్పందిస్తూ..

కుక్కలు చనపోతున్నట్లు వివిధ వార్డుల నుంచి ఫోన్లు వచ్చిన వెంటనే తమ సిబ్బంది వెళ్లి వాటిని ఊరి బయటికి తరలించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు తెలిపా రు. ఏ వ్యాధితో చనిపోతున్నాయి.? ఎలా చనిపోతు న్నాయి.? అన్నది పశువుల వైద్యులు గుర్తించాలని సూచించారు.

## ఆదర్శ్ రెడ్డి పాదయాత్రలో భారీగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

**నవతెలంగాణ-రామచంద్రాపురం:** బీఆర్ఎస్ పార్టీ పటాన్చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, ఆయన సతీమణి భారతినగర్ కార్పొరేటర్ సింధు బుధవారం తలపెట్టిన గణేష్ గడ్డ పాదయాత్రకు పటాన్చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుచరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆదర్శ రెడ్డి నివాసం నుంచి గణేష్ గడ్డ ఆలయం వరకు సాగిన పాదయాత్రలో అడుగడుగునా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల నీరాజనాలతో పాదయాత్ర విజయవంతంగా కొనసాగింది. బీఆర్ఎస్ పార్టీ తరపున నియోజకవర్గం సమన్వయకర్తగా నియమించిన సందర్భంగా పాదయాత్ర నిర్వహించి గణేష్ గడ్డ ఆలయంలో పూజలు నిర్వహించి మొక్కు చెల్లించుకోన్నానని ఆదర్శ్ రెడ్డి తెలిపారు. తమ విన్నపంతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అందర్నీ కలుపుకొని పటాన్చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతా నికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సిల్వర్ జూబ్లీని అందరూ విజయవంతం చేయాలని కోరారు.



## 'రాజీవ్ యువ వికాసం'కు హెల్ప్ డెస్క్ ఏర్పాటు

- 08455276155 నంబర్‌ను సంప్రదించండి
- జిల్లా కలెక్టర్ క్రాంతి పల్లూరు

**నవతెలంగాణ-సంగారెడ్డి**



రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తు చేసుకున్న వారి కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి పల్లూరు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో పంచాయితీ రాజ్, రెవెన్యూ మున్సిపల్ మిషన్ భగీరథ అధికారులతో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల స్థాయిలో కుల ,ఆదాయ పత్రాలు త్వరిత గతిన అందించాలన్నారు. ఏదైనా సందేహం ఉంటే కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ నెంబర్ 08455276155ను సంప్రదించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలన్నారు. వివిధ మండలలో పైలెట్ ప్రాజెక్ట్ కింద చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు లబ్ది దారులకు అందించాలన్నారు. బేస్మెంట్ పూర్తి చేసిన లబ్ది దారులకు ప్రభుత్వం తరపున లక్ష రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎల్ఆర్ఎస్ పెండింగ్ పూర్తి చేయాలన్నారు. వేసవిలో త్రాగునీరు సమస్య తలెత్తకుండా చేసి ఏదైనా త్రాగు నీరు సమస్య ఉంటే ట్యాంకర్ ద్వారా నీరు అందించాలన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలన్నారు. మునిపల్ పరిధిలో 100శాతం పన్ను వసూలు చేయాలని ఆదేశించారు.అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు అందించాలని, కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్డీవోలు తహసిల్దార్లు, ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పరిశీలనలు పారదర్శకంగా నిర్వహించాలి. మహిళా పెట్రోల్ బంక్ లకు స్థల పరిశీలన చేసి పూర్తి చేయాలన్నారు. జిల్లా లో నూతనంగా ఏర్పడిన తాసిల్దార్ కార్యాలయం మున్సిపల్ కార్యాలయల కోసం స్థల పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా,మండల స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులు వేగంగా పరిష్కరించాలి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి,పిడి హౌసింగ్ చలపతి రావు, పీడీ డీఆర్‌డీఓ జ్యోతి, డీపీఓ సాయి బాబా, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీఓలు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### అగ్నివీర్ దరఖాస్తు గడువు 25 వరకు పెంపు

భారత సైన్యంలో అన్ని కేటగిరిలో నియామకం కోసం వెలువరించిన దరఖాస్తు గడువు పెంచినట్లు జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత సైన్యంలో నియామక సంవత్సరం 2025-26 కొరకు అగ్నివీర్ (అన్ని కేటగిరీలు), జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్లు/ ఇతర హెూదాల నియామక నోటిఫికేషన్‌ను 2025 మార్చి 12న www.joinindianarmy.nic.in వెబ్ పోర్టల్‌లో విడుదల చేయబడినదన్నారు. అగ్నివీర్ జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్లు/ ఇతర హెూదాల నియామకానికి సంబంధించిన ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్షకు నమోదు గడువును 2025 ఏప్రిల్ 25 వరకు పొడిగించారన్నారు. ఆసక్తి, అర్హతలు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

### పీఎం ఇంటర్న్‌షిప్ పథకం గడువు 15 వరకు పెంపు

భారత ప్రభుత్వం, కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు అందించే 'ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకము' రెండో దశ దరఖాస్తు గడువు ఈనెల 15 వరకు పొడిగించారాని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ ఇంటర్న్ షిప్ పథకానికి కావలసిన అర్హత ప్రమాణాలు: 21 నుండి 24 ఏండ్ల మధ్య వయస్సు కలిగిన వారై ఉండాలి, కుటుంబంలో ఎవరూ ప్రభుత్వ ఉద్యోగి ఉండకూడదు, 10/12/ఐటిఐ / పాలిటెక్నిక్ డిప్లొమా లేదా డిగ్రీ పూర్తయి ఉండాలి. గత ఏడాది కుటుంబ ఆదాయం రూ.8 లక్షల లోపు కలిగి ఉండాలి. దరఖాస్తు చేయు విధానం: pminternship. mca. gov.in పోర్టల్ సందర్శించి లాగిన్ చేయలని యువత నైపుణ్యాలను వారి భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవడానికి ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోవలన్నారు.

## సెల్ ఫోన్ పోగొట్టుకుంటే సీఈఐఆర్‌ను వాడాలి

- 332 మొబైల్స్ రికవరీ..బాధితులకు అందజేత
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**నవతెలంగాణ-సంగారెడ్డి**



సెల్ ఫోన్ పోగొట్టుకుంటే సీఈఐఆర్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయం సంగారెడ్డిలో ఏర్పాటు చేసిన "మొబైల్ రికవరీ మేళా"లో ఆయన మాట్లాడుతూ.. దొంగలించిన లేదా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల రికవరీ కోసం గత 15 రోజుల క్రితం జిల్లా ఐటి-సెల్ సిబ్బందితో స్పెషల్ టీమ్స్ ను ఏర్పాటు చేసి, ప్రత్యేక దృష్టి సారించామన్నారు. సీఈఐ ఆర్ పోర్టల్ ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు నమోదు చేయబడిన 9878 దరఖాస్తుల్లో 2150 ఫోన్లను గుర్తించి, ఇదివరకే బాధితులకు అందించామన్నారు. ఇందులో స్పెషల్ టీమ్స్ ద్వారా-332 సెల్ ఫోన్ లను మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుంచి రికవరీ చేశామన్నారు. వాటిని "మొబైల్ రికవరీ మేళా" కార్యక్రమం ద్వారా బాధితులకు అందించామన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ ( https://www.ceir.gov.in ) నందు బ్లాక్ చేసి, సంబంధిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుంచి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఎవరైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ స్పెషల్ టీంలో సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార, టెక్నికల్ అసిస్టెంట్ రాజలింగం, జ్యోతి, భవాని, స్నేహిత, ఇర్ఫాన్ అలీ, హరికృష్ణ, సతీష్, దీపక్, ఉదయ్, మమత, భారతి, ఇందిర, విజయ్, హరీష్ తదితర ఐటి సెల్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్

**నవతెలంగాణ-సంగారెడ్డి**



పోషణ అభియాన్ ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి 22 వరకు జరిగే పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో మహిళా, స్త్రీ ,శిశు సంక్షేమ,వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, వైద్య శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది ముఖ్యంగా మొదటి 1000 రోజుల ప్రాముఖ్యతపై పోషణ ట్రాకర్‌లో లబ్దిదారుల రిజిస్ట్రేషన్‌లపై అవగాహన, పోషణలోపం ఉన్న పిల్లలను గుర్తించి పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషక ఆహారం కార్యక్రమంలో నమోదుచేసి వారి పోషణ స్థితిని మెరుగుపరిచే అవగాహన కార్యక్రమాలు ఉంటుందన్నారు. ఊబకాయాన్ని తగ్గించే విధంగా జీవనశైలిలో మార్పులు తీసుకొచ్చే విధంగా ఈ కార్యక్రమల ఉద్దేశం అన్నారు. జిల్లాలో పోషకాహార లోపాన్ని తగ్గించడం ద్వారా పిల్లలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు , కౌమార బాలికల ఆరోగ్యాన్ని మెరుగుపరచమే అని అన్నారు. జిల్లా వ్యాప్తంగా పోషణ పక్షం కార్యక్రమాలను నిర్వహించి, గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు దీని ఉద్దేశాన్ని అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు .గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పోషకాహార అవసరాలను వివరించలన్నారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ లలిత కుమారి, డి ఆర్ డి ఓ జ్యోతి, జిల్లా వైద్యాధికారి, గాయత్రి దేవి, జడ్పీ సీఈవో జానకి రెడ్డి , ఇంజినింగ్ శాఖ అధికారులు, సీడీపీవోలు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత



**నవతెలంగాణ-జహీరాబాద్**

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా॥ సిద్ధం.ఉజ్వల్ రెడ్డి అన్నారు. బుధవారం జై బాపు, జై భీం, జై సంవిధాన్ నినాదంతో జహీరాబాద్ మండలం చిరాగ్‌పల్లీ, బూర్దీపాడ్ గ్రామాల్లో పాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ముప్పు తెచ్చే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ మండలాధ్యక్షులు పి.నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంగా పేరుగాంచిన భారతదేశంలో రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్రం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ మహ్మద్.ముబీన్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ చైర్మెన్ భీమయ్య, మాజీ సర్పంచ్‌లు నర్సింహారెడ్డి, జగన్మోహన్, మాజీ కౌన్సిలర్ శేఖర్,తదితరులున్నారు.

**నవతెలంగాణ-మెదక్‌డెస్క్:** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మత రాజకీయాలను, రాజ్యాంగంపై దాడిని అడ్డుకోవడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. జహీరాబాద్ నియోజకవర్గం రాజ్యాంగం పరిరక్షణ కోఆర్డినేటర్ జూలూరి ధనలక్ష్మి బుధవారం కల్హేర్ మండలంలోని బిబిపేట్, ఫతేపూర్ గ్రామాల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జై సంవిధాన్ యాత్రను గ్రామాలల్లో చేశారు . అనంతరం గ్రామాల్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తర్వాతగ్రామ ప్రధాన కోడలిలో ప్రజలందరితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జె.ధనలక్ష్మి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా మత రాజకీయాలను చేస్తూ ప్రజల మధ్యల విద్వేషాలను నింపుతూ రాజ్యాంగంపై దాడి చేయాలని చూస్తుందని భారత రాజ్యాంగంపై బీజేపీ ప్రభుత్వం దాడిని ఖండిస్తూ ఎండ కడుతున్నామన్నారు. పార్లమెంటు నిండు సభలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అవమానించడం తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు బూరుగుల పోచయ్య ,మాజీ ఎంపీపీ మల్లేశం, నిజాంపేట్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండు విటల్, బండారి సాయిలు, గుండు సురేష్, జి .దేవదాస్, తదితరులు, పాల్గొన్నారు.

## నీటి కొరత తీర్చాలని ఎంపీడీవోకు వినతి

**నవతెలంగాణ-మెదక్‌డెస్క్:** కల్హేర్ మండలంలోని మార్డి గ్రామంలో నీటి కొరత తీర్చాలని బీజేపీ మండలాధ్యక్షులు యెన్నం అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. గ్రామంలో గత కొన్ని రోజులుగా నీటి సమస్య ప్రజలను వేధిస్తోందన్నారు. నీటి కోసం మహిళలు పడరాని పాట్లు పడుతున్నారనీ పేర్కొన్నారు. నీటి కొరత తీర్చాలని పలుమార్లు గ్రామపంచాయతీ కార్యదర్శి ఉన్నతాధికారులకు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. నీటి కొరత తీర్చడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. వేసవి కాలంలో ప్రారంభంలోనే ఈ పరిస్థితి నెలకొందని భవిష్యత్తుకు ముందస్తు ప్రణాళిక లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నీటి సమస్య నీటి కొరతను తీర్చాలని గ్రామస్తులు కోరుకుంటు న్నార న్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అభిలాష్, అరవింద్, నర్సింలు, రాజు, నాగరాజు, తదితరులు, పాల్గొన్నారు.



## ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-మంత్రి దామోదర్ చొరవతో ఆందోల్ నియోజకవర్గం అభివృద్ధి**

**-కాంగ్రెస్ మండలాధ్యక్షులు దుర్గారెడ్డి**

**నవతెలంగాణ-పుల్కల్**



ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ పుల్కల్ మండలాధ్యక్షులు దుర్గారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత 10 ఏండ్లు చేసిన పనులు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఒక ఏడాది కాలంలోనే చేసిందన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎల్లప్పుడూ అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నారన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం, బీటీ రోడ్ల నిర్మాణం, మురికి కాలువల నిర్మాణం, సింగూరు ఎడమ కాలువకు సీసీ నిర్మాణం కోసం రూ.100 కోట్ల పైచిలుకు మంజూరు చేసి అట్టి పనులను ఆయన దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఇలాంటి అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు కొందరు కాంగ్రెస్ పార్టీ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఇక ముందు తమ కాంగ్రెస్ పార్టీపై ఎవరైనా అసభ్యకరంగా మాట్లాడితే వారు ఎంతటి వారైనా సహించేది లేదని హెచ్చరించారు.

## జోగిపేటలో వాషింగ్టన్ సుందర్ షూటింగ్



**నవతెలంగాణ-జోగిపేట :** ఎస్ఎస్ మూవీ కార్పొరేషన్ బ్యానర్ పైన సత్యా వినుకొండ దర్శకత్వం వహిస్తూ హీరోగా నటించిన చిత్రం వాషింగ్టన్ సుందర్ సినిమా షూటింగ్ బుధవారం ఆందోల్ మండలం డాకూర్ రైస్ మిల్‌తోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో నిర్వహించారు. సినిమాకు సంబంధించిన పలు సన్నివేశాలను చిత్రీకరించారు. జోగిపేట పట్టణానికి చెందిన అనుశ్రీ బసవ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇదొక వెరైటీ యాక్షన్ ఎంటర్టైన్మెంట్ మూవీ ఈ మూవీలో పుష్ప మూవీలో సీఎం క్యారెక్టర్‌గా నటించిన అధూ కలం నరేన్, మురళీధర్ గౌడ్, నాగ మహేష్, బలగం సంజయ్ కృష్ణ చత్రపతి శేఖర్, సమ్మెట గాంధీ, జాతి రత్నాలు ప్రేమ్ కుమార్, దేవా బి.శెట్టి తదితరులు నటిస్తున్నట్లు, ఈ మూవీ షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులలో బిజీగా ఉందనీ, అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని సినిమాను రిలీజ్ చేస్తామని దర్శకుడు సత్య వినుకొండ తెలిపారు. జోగిపేట పరిసర ప్రాంతాలలో సినిమా షూటింగులు జరిపి ఔత్సాహిక కళాకారులకు సినిమాల్లో అవకాశం కల్పించే సినిమా దర్శకులకు పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుపు కోవడానికి వారికి సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తున్న జోగిపేట కళా సమితి ఆధ్వర్యంలో వారికి సన్మానం చేశారు. అధూకలం నరేన్ ను జోగిపేట కళా సమితి అధ్యక్షులు ప్రేమ్ కుమార్, సభ్యులు సుగ్నేష్, అంజయ్య, నవీన్ కుమార్ గౌడ్, వెంకటేశం, పాండురంగం తదితరులు సన్మానించారు.

## పెంచిన పన్నులపై నిలదీస్తే అక్రమ కేసులా



**నవతెలంగాణ-మెదక్ డెస్క్**

మున్సిపాలిటీలో పెంచిన పన్నులను తగ్గించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసినందుకు అక్రమ కేసులు బనాయించారని తూప్రాన్ మున్సిపల్ మాజీ తొలి చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ ఆరోపించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులను పోలీసులు బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ వాళ్ల గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో మున్సిపాలిటిలో ప్రజల పైన అడ్డగోలుగా పన్నులు పెంచి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మున్సిపాలిటీలో ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో తాజా మాజీ కౌన్సిలర్లు బొంది అరుణ వెంకట్ గౌడ్, సత్య లింగం, పార్టీ నాయకులు ఎండి సత్తార్, రాజు, ఆంజనేయులు, శ్రీకాంత్, ఏర్పుల బాలరాజ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు



**నవతెలంగాణ-హవేలీ ఘనపూర్**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తారని ప్రజలకు అభిప్రాయం ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కోచెరువు తాండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రకాలుగా దోపిడీ చేసిందని, ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. రాబోయే రోజులలో అన్ని వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ తహసిల్దార్ సింధూ రేణుక, ఎంపీడీవో రవి ఈశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, రాము, గోపాల్ నాయక్, శీను నాయక్, పవన్, సంగమేశ్వర్, నవీన్, తౌర్య నాయక్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం దృష్టిలో అందరూ సమానమే

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**నవతెలంగాణ-టేక్మాల్**

ధనవంతులు తినే బియ్యమే పేదవాళ్ళు తినాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా ఆహార భద్రత కార్డు దారులకు ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం మండలంలోని చంద్రు తండాలో లంబాడా సామాజిక వర్గానికి చెందిన రమావత్ పీరియ ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యం భోజనాన్ని వారి కుటుంబ సభ్యులు ఇతర జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉగాదిన ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీతో ఇలాంటి పేదవారికి ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. సన్నబియ్యంతో భోజనం సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. పేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ఆహార భద్రతా కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. భోజన అనంతరం కలెక్టర్ రమావత్ పీరియ కుటుంబ సభ్యులకు శాలువా బహుకరించి, స్వీట్స్ అందజేశారు. కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని చౌక ధరల దుకాణాలకు సన్నబియ్యం స్టాకు చేరినట్లు తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, తహసీల్దార్ తులసిరాం, ఎంపీడీవో విటల్, తదితరులు పాల్గొన్నారు.

## ధరణి సమస్యలను పక్కా ప్రణాళికతో పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**నవతెలంగాణ-హవేలీ ఘనపూర్**

ధరణి సమస్యలను పక్కా ప్రణాళికతో పరిష్కరించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ధరణి సమస్యలపై సంబంధిత జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ కలెక్టరేట్ సూపర్డెంట్లు, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి సమస్యలపై దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు ధరణి దరఖాస్తులు పెండింగులో ఉన్న దరఖాస్తులపై. వాటి పరిష్కారం కోసం స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిష్కారం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపర్డెంట్లు వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇసుక రీచ్ పరిశీలన

- తహసీల్దార్ కృష్ణ

**నవతెలంగాణ-వెల్దుర్తి**

ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని హల్దీ వాగు పరిసర ప్రాంతాల్లో ఇసుక రీచ్‌ల ప్రాంతాలను పరిశీలించామని తహసీల్దార్ కృష్ణ తెలిపారు. మండల పరిధిలోని వెల్దుర్తి, హస్తాల్ పూర్, కుకునూర్, దామరంచ, గ్రామాల శివారులో గల హల్దీ వాగులోని ఇసుక రీచ్‌లను పరిశీలించేందుకు మైనింగ్ శాఖ, ఇరిగేషన్ శాఖ, రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. ఇసుక మాఫియా అడ్డుకట్టు వేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

## అదనపు కట్నం కోసం వేధింపులు

- ఎస్ఐ మధుకర్ రెడ్డి



**నవతెలంగాణ-శివ్వంపేట**

వివాహితను అదనపు కట్నం కోసం వేదిస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం మండలంలోని ఉసిరికపల్లి గ్రామపంచాయతీ మధిర గ్రామమైన కొట్టాల గ్రామానికి చెందిన పూజితను మేడ్చల్ మండలం పూడూరు గ్రామానికి చెందిన బాసుపల్లి శ్రీధర్ రెడ్డితో 11 ఫిబ్రవరి 2022లో వివాహం జరిగినది. వివాహ సమయంలో పూజితకు పుట్టింటి వారు 50 తులాల బంగారం, రూ.25 లక్షల కట్నం, మిగతా పెళ్లి వస్తువులు కానుకలుగా ఇచ్చుకున్నారు. పెళ్ళైన 4 నెలలకే శ్రీధర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగినదన్నారు. అప్పటి నుంచి కొన్నిరోజులు అత్తగారింట్లో, మిగతా రోజులు తల్లిగారి ఊరైనా కొట్టాలలో ఉంటుందన్నారు. తన భర్త చనిపోయిన నుంచి తనను అత్తింటి వాళ్ళ మానసికంగా ఇబ్బందులు పెడుతూ తల్లిగారింటి నుంచి అదనపు కట్నం తేవాలని అత్తమామలు ఆడపడుచు ఆమె భర్త తనను వేధింపులకు గురి చేస్తున్నారని బుధవారం పూజిత చేసిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎన్ఎస్‌యూఐ



**నవతెలంగాణ-నర్సాపూర్**

గత 55 ఏండ్లుగా విద్యార్థుల సంక్షేమమే లక్ష్యం గా ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘం పనిచేస్తుందని ఎన్ఎ స్‌యూఐ జిల్లా అధ్యక్షులు హరీష్ వర్ధన్ అన్నారు. బుధవారం ఎన్ఎస్‌యూఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, నర్సాపూర్ పట్టణంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. అనంతరం ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎన్ఎస్‌యూఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఇది రాజకీయ పార్టీ కాదని, ఒక రాజకీయ వేదిక కాదని, ఇది ప్రతి విద్యార్థి కోసం ఉన్న న్యాయ పోరాట వేదిక అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభు లింగం, కృష్ణారెడ్డి, నవీన్, నితీష్, సాయి, ఆంజనేయులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు వరంగా సీఎంఆర్ఎఫ్

**నవతెలంగాణ-మెదక్ డెస్క్**

తూప్రాన్ మండల పరిధిలోని యావాపూర్ గ్రామంలోని లబ్ధిధారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ యాదవరెడ్డి పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ అనేది పేదలకు ఒక వరంలాగా, నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆర్థిక సహాయంగా ఊరట కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి , చాకలి రాజు, పిట్ల స్వామి, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## హైవే సరే... మురికి కాలువలేవి...?





- మురికి కాలువలు లేని రోడ్డుతో స్థానికుల్లో ఆందోళన
- మెదక్ రోడ్ బ్రిడ్జి నుంచి కేఎస్ఆర్ వెంచర్ వరకు డ్రైనేజీ లేకుండానే రోడ్డు
- ఇతర గ్రామాల వద్ద రోడ్డుకిరువైపులా మురికి కాలువలు
- టైల్స్ వేసి ప్లాస్‌ఫావమ్‌ల ఏర్పాటు
- రామాయంపేటను విస్మరించడానికి కారణమేమి..?

**నవతెలంగాణ-రామాయంపేట**

హైవే నిర్మాణం అంటే అభివృద్ధికి సంకేతం, కాని అదే అభివృద్ధి పనులు, ప్రణాళిక లేకుండా సాగితే భవిష్యత్తులో ప్రజల సమస్యలకు దారి తీస్తుంది. రామాయంపేట మీదుగా నిర్మాణంలో ఉన్న నేషనల్ హైవే 765డి రోడ్డు నిర్మాణంలో ప్రజలను ఆందోళన గురిచేసే పరిస్థితులు తలెత్తుతున్నాయి. సంబంధిత ఇంజనీర్లు మెదక్ జిల్లా పరిధిలో డివైడర్ లేకుండా రహదారి నిర్మాణం చేపట్టడంపై ఇప్పటికే తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశంపై 'నవతెలంగాణ ' ప్రత్యేక కథనం ఇచ్చిన సంగతి విధితమే. ఇప్పుడు మరో సమస్యగా మురికి కాలువల నిర్మాణం లేకుండా రోడ్డు ఏర్పాటు చేయడం, స్థానికుల ఆగ్రహానికి కారణమవుతోంది.

### డ్రైనేజీ లేకుండానే రోడ్డు

రామాయంపేట పట్టణం, మెదక్ రోడ్డులోని బ్రిడ్జి నుంచి కేఎస్ఆర్ వెంచర్ వరకు నిర్మిస్తున్న హైవేకు, రహదారికి ఇరువైపుల మురికి నీరు, వర్షపు నీరు వెళ్లేందుకు మురికి కాలువల నిర్మాణం చేయకపోవడం పట్ల స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే వెంచర్లు, నివాస గృహాల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఫంక్షన్ హాల్, వివేకానంద ఆవాస విద్యాలయం ఇప్పటికే కొనసాగుతున్నాయి. చాలామంది ఈ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం చేసుకొని నివాసం ఉంటున్నారు.

### రోడ్డుకిరు వైపులా మురికి కాలువలు

ఈ హైవే రోడ్డు నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలలో, గ్రామాల మీదుగా వెళుతున్న రోడ్డుకు, ఇరువైపులా మురికి కాలువలు నిర్మిస్తున్నారు. ఆ మురికి కాలువల పైన టైల్స్‌తో అందమైన ప్లాట్ ఫామ్‌లు ఏర్పాటు చేస్తున్నారు. కానీ రామాయంపేట పట్టణంలో కనీసం మురికి కాలువలు లేకుండా రోడ్డు వేయడం, కాంట్రాక్టర్ల లాభాల కోసమా..? ఇంకెవరి స్వలాభాల కోసం ఇంజనీర్లు సహకరిస్తున్నారనే అనుమానాలు తలెత్తుతున్నాయి.

### మురికి కాలువలు లేని రోడ్డుపై స్థానికుల్లో ఆందోళన

గ్రామాలు, నివాసాల మధ్యగా వెళ్తున్న ఈ హైవేలో మురికి నీరు, వర్షపు నీరు నిర్వహణపై నిర్లక్ష్యం చేయడాన్ని స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వర్షాకాలంలో నీరు రోడ్లపై నుంచి వరదగా వెళ్లే అవకాశం ఉంది. దీంతో ప్రమాదాలు జరుగుతాయని, రోడ్డుపై నిలిచిపోయిన నీటితో, దోమలు, ఈగలు వృద్ధి చెంది రోగాల బారిన పడడం తప్పదని వారు ఆందోళన చెందుతున్నారు. భవిష్యత్తులో మురికి నీరు బయటకు పోక, తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందంటున్నారు. హైవే నిర్మాణంలో భాగంగా అవసరమైన చోట్ల మురికి కాలువలు నిర్మించాలని, లేదంటే ఆందోళనలకు దిగుతామని హెచ్చరిస్తున్నారు

## జ్యోతిబాపూలే జయంతోత్సవానికి ఏర్పాట్లు

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**నవతెలంగాణ-హవేలీ ఘనపూర్**

సామాజిక సంస్కరణాల నాందికర్త, మహిళలు, బలహీనవర్గాల విద్యాభివృద్ధికి రూపకర్త మహాత్మా జ్యోతిభాపూలే 199వ జయంతోత్సవాన్ని ఈ నెల 11న అధికారికంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న శుక్రవారం ఉదయం 10-30 గంటలకు ధ్యాన్ చంద్ చౌరస్తాలో గల జ్యోతిభా పూలే విగ్రహానికి పుష్పామాలంకరణ గావించి అనంతరం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ఆడిటోరియమ్‌లో జ్యోతిభా పూలే చిత్రా పటా నికి పుష్పామా లంకరణ, జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో ప్రజా ప్రతినిధులు, జిల్లాలోని బీసి, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు, జిల్లాలోని ప్రజలు అధిక సంఖ్యాలో పాల్గొని కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

- సీపీఐ(ఎం) డిమాండ్



**నవతెలంగాణ-మెదక్ టౌన్**

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా బుధవారం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ ఎదుట కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు 2024 నుంచి తగ్గాయని ఇటీవలి కాలంలో అవి మరింత తగ్గాయన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్‌పై రూ.50లు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల సబ్సిడీ, సబ్సిడీయేతర వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడనున్నదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగే గ్యాస్ ధరల ప్రభావం మిగతా నిత్యవసర వస్తు ధరలపై కూడా పడుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభ భయంతో ప్రజలు అల్లాడుతుంటే ఉపాధి పెంచి ధరలను తగ్గించాల్సింది పోయి కేంద్రం గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారాలను వేస్తున్నదని విమర్శించారు. ఇప్పటికే ప్రజలకు ఉపాధి లేక, ఆదాయం లేక నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతూ వారి కొనుగోలు శక్తి క్షీణించిందన్నారు. ధరలు పెంచుకుంటూ పోతే వారు జీవనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు లక్షల కోట్లు రుణాలు రాయితీలుగా ఇచ్చి ఆ భారాన్ని పేద ప్రజలపై మోపుతున్నదని విమర్శించారు. పెరిగిన గ్యాస్ ధరల వల్ల మహిళలపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. గృహ వినియోగదారులు దీనివల్ల నెలకు జిల్లా ప్రజలపై అదనంగా భారం పడుతుందని కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా జిల్లా ప్రజలు కూడా ఐక్యం చేసి పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే. మల్లేశం, ఏ, మహేందర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సంతోష్, నాయకులు భాను, సత్యం, రాణి, మల్లయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## భూమికోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ

- చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**నవతెలంగాణ-చేగుంట**

భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతంగా పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో బస్టాండ్ చౌరస్తా వద్ద బుధవారం రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహా విష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై చాకలి ఐలమ్మ విగ్ర హాన్ని ఆవిష్కరించారు. పూలమాల వేసి నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారిని, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత అని, దొరలకు, దేశ్‌ముక్‌లకు ఎదురు నిలబడి భూ పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నారెడ్డి, తాసిల్దార్ శ్రీకాంత్, ఏపిఎం లక్ష్మీనరసమ్మ, ఏవో హరిప్రసాద్, ఏవో మాధవి, మండల అధ్యక్షులు నారాయణరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు అన్నం రవి తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించాలంటూ కార్మికుల వినూత్న నిరసన

- గ్రామంలో భిక్షాటన చేస్తూ నిరసన తెలుపుతున్న కార్మికులు



**నవతెలంగాణ-మనోహరాబాద్**

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలంటూ కార్మికులు భిక్షాటన చేస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. బుధవారం మండలంలోని జీడిపల్లి గ్రామంలో కార్మికులు భిక్షాటన చేపట్టారు. కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు రాక పోవడంతో తీవ్ర ఇబ్బందులను పడుతున్నామని, అప్పులు చేసి కుటుంబాలను పోషించుకునే పరిస్థితి నెలకొందని వెంటనే కార్మికులకు వేతనాలు చెల్లించాలన్నా రు. జీడిపల్లి గ్రామంలో ఐదు నెలలుగా వేతనాలు రాక ఇంటింటికి తిరిగి భిక్షాటన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని లేనియెడల పనులు బందు చేసుకొని రోజుకు ఒక నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని కార్మికుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అర్జున్, భూపాల్, సత్యనారా యణ, రామచందర్, ముత్యాలమ్మ, రేణమ్మ సువర్ణ, పాల్గొన్నారు.

## కన్వెన్షన్ హాల్ నిర్మించడం అభినందనీయం

- ఎమ్మెల్యే సునీత రెడ్డి



**నవతెలంగాణ-నర్సాపూర్**

మారుమూల ప్రాంతంలో అధునాతనమైన పద్ధతిలో కన్వెన్షన్ హాల్ నిర్మించడం అభినందనీయమని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. మండల పరిధిలో రామచంద్రపురం గ్రామ శివారులో బీవీఆర్ఐటీ సమీపంలో బుధవారం నర్సాపూర్, సంగారెడ్డి ప్రధాన రోడ్డు పక్కన నూతనంగా నిర్మించిన కన్వెన్షన్ హాల్‌ను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎక్కువ శాతం మంది నిరుపేద కుటుంబాలకు చెందిన వారు ఉంటారన్నారు. అటువంటి వారు శుభకార్యాలు చేసుకునేందుకు తక్కువ ధరకు కన్వెన్షన్ హాల్‌ను ఇవ్వాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ అశోక్ గౌడ్, మాజీ జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, నాయకులు శ్రీశైలం, నరసింగరావు, పంబల బిక్షపతి, జితేందర్ రెడ్డి, సేనాధిపతి, కరుణాకర్ పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మార్చారు

- ఎమ్మెల్యే సునీత రెడ్డి



**నవతెలంగాణ-నర్సాపూర్**

ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసే ప్రజా ప్రభుత్వ రేషన్ దుకాణాల వద్ద కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ ఫ్లెక్సీలు పెట్టి రేషన్ దుకాణాలను పూర్తిగా కాంగ్రెస్ పార్టీ కార్యాలంగా మార్చి ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేస్తున్నారని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్‌లోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ పేరుతో రేషన్ దుకాణాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. సన్న బియ్యంలో విపరీతమైన నూకలు, వాటితో పాటు దొడ్డు బియ్యం వస్తున్నాయన్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని ఎమ్మెల్యే సునీత రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కేంద్రాల వద్ద అన్ని సదుపాయాలను కల్పించాలని, వరి ధాన్యాన్ని తూకం వేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ అశోక్ గౌడ్, పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి, నాయకులు ఆంజనేయులు గౌడ్, ప్రసాద్, వినయ్, సద్దాం, సాయి, నవీన్, సాకేత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి సీసీ రోడ్డు మంజూరు



**నవతెలంగాణ-చేగుంట**

కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన రూ.15 లక్షల నిధులతో సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటుందన్నారు. పేద ప్రజలకు సన్నబియ్యం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, పిఏసిఎస్ చైర్మన్ మేకల పరమేష్, దుబ్బాక నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఉద్దీన్, మాజీ సర్పంచి కాశబోయిన భాస్కర్, శీనన్న నాయకులు అయిత పరంజ్యోతి, జూకంటి రాజా గౌడ్, కన్యారం సతీష్, సంద్రుగు శ్రీకాంత్, రెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు నరసింహ, నాయకులు నాగరాజు, బలరాం, శ్రీనివాస్, నదీమ్, తదితరులు పాల్గొన్నారు

## రోజూ వారి మెనూని పక్కాగా అమలు చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**నవతెలంగాణ-మెదక్**

విద్యార్థులకు అందించే ఆహారం పట్ల రోజూ వారి మెనూని పక్కాగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం జిల్లాలోని టేక్మాల్ మండలంలో కేజీబీవీ పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ ముచ్చటించారు. ఎక్కడ నుంచి వచ్చారు? ఎలా చదువుతున్నారు? ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనాన్ని సమయానికి అందిస్తున్నారా? వంటి వివరాలను అడిగి తెలుసుకుంటూ, చక్కగా చదువుకొని ఉన్నత విలువలతో వృద్ధిలోకి రావాలని మార్గనిర్దేశం చేశారు. అలాగే ప్రతిరోజూ సరుకుల నాణ్యతను నిశితంగా పరిశీలించా లని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా అనుసరించాలని, సమయా నుగు ణంగా రుచికరమైన పోషకాహారాన్ని విద్యార్థులకు ఇవ్వాలని, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌లను తనిఖీ చేసి, ఖచ్చితంగా సమయపాలన పాటించాలని సూచించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**నవతెలంగాణ-చేగుంట:** ప్రతి రైతు మండలంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. చేగుంట మండలంలోని బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపిఎం లక్ష్మీనరసమ్మతో కలిసి ప్రారంభించారు. అనంతరం వడ్లను ఎలక్ట్రానిక్ కాంటపై తూకం వేశారు. ఇబ్రహీంపూర్ గ్రామంలో పిఏసిఎస్ సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం పండించిన పంటను రైతులు దళారుల చేతుల్లో పెట్టి మోసపోవద్దని, అసలే కరెంటు లేక, భూగర్భ జలాలు పూర్తిగా అడు గండిపోయాయని, రైతులు కష్టపడి పండించిన పంటను వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నారెడ్డి, తాసిల్దార్ శ్రీకాంత్, ఐకెపి ఏపిఎం లక్ష్మీనరసమ్మ వ్యవసాయ అధికారి హరిప్రసాద్, ఏఈఓ మాధవి, మండల పార్టీ అధ్యక్షులు కోమండ్ల నారాయణరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుంచి పునర్నిర్మాణానికి కృషి

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాసాయిపేట యాదగిరి





**నవతెలంగాణ-మనోహరాబాద్**

ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి పునర్నిర్మాణానికి కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాసాయి పేట యాదగిరి కోరారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని రెండు గ్రామాలలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగను ఆహ్వానించినట్టు ఆయన పేర్కొన్నా రు. మండలం చెట్ల గౌరారం, ములుగు మండలం బస్వా పూర్ గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించడానికి ఈ నెల 27 నుంచి 30 తేదీల మధ్య సమయాన్ని కేటాయించినట్టు ఆయన పేర్కొ న్నారు. రెండు గ్రామాల ప్రజల నుంచి సమయాన్ని ఖరారు చేసి ఆహ్వానించనున్నట్టు ఆయన పేర్కొన్నా రు. ఉమ్మడి మెదక్ జిల్లాలో జరిగే అంబేద్క ర్ విగ్రహాల ఆవిష్క రణ కార్యక్రమాలను ప్రతి ఒక్క రూ పాల్గొని విజయవంతం చేయ డానికి కృషి చేయాలని మాసా యిపేట యాదగిరి పేర్కొ న్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మా ర్పీఎస్ నాయకులు చెట్లపల్లి యాదగిరి, వర్గంటి మురళి, రావెల్లి నరసింహులు, మన్నె నర్సింలు, పాల్గొన్నారు.

## గ్రామాలకు నీటిని విడుదల చేయాలి



**నవతెలంగాణ-దౌల్తాబాద్**

పల్లెలను పట్టుకొమ్మలుగా తీర్చిదిద్దడంలో బీఆర్ఎస్ పాత్ర కీలకమని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం మాచన్నపల్లి ఎక్స్ రోడ్డు సమీపంలో కెనాల్ పిల్ల కాలువల నీటి పారుదల కొరకు ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎద్దేడిచిన ఎవుసం రైతేడ్చిన రాజ్యం ఏనాడు అభివృద్ధిలోకి రాలేవని దుయ్యబట్టాడు గత బిఆర్ఎస్ పాలనలో సీఎం కేసీఆర్ అధ్యక్షతన దుబ్బాక నియోజకవర్గ వ్యాప్తంగా కాల్వల నిర్మాణాలు జరిగి రైతులకు నీరు అందించడం జరిగిందన్నారు నేడు రేవంత్ ప్రభుత్వం రైతుల పట్ల కన్నెర్ర చేస్తుందని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్, పడకండి శ్రీనివాస్ గుప్త, వేమ శ్రీనివాస్, చేగుంటా తాజ మాజీ జెడ్పీటీసీ మోదాం శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నారాయణ రెడ్డి , పులి మామిడి కిష్టాపూర్ మాజీ సర్పంచ్ నాయిని రాజగోపాల్,నాయకులు రాజిరెడ్డి,హెూలియా అల్లం శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## పోషక ఆహారాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఐదవ వార్డ్ కౌన్సిలర్ అన్నగోని వినోద్ గౌడ్**

**నవతెలంగాణ-సిద్దిపేట**



అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాలను బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఐదవ వార్డ్ కౌన్సిలర్ అన్నగోని వినోద్ గౌడ్ కోరారు. పోషణ పక్షం ఉత్సవాల్లో భాగంగా వార్డులను అంగన్వాడీ కేంద్రంలో పోషణ ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే తల్లి ముర్రిపాలు తాగించాలని, ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తుందని అన్నారు. అదేవిధంగా చిన్నారులకు టీకాలు వేయించాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వప్న, అంగన్వాడీ టీచర్లు స్వప్న, చంద్రకళ, జ్యోతి, ఆయాలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేసి గ్రామాల్లో తిరగాలి

**నవతెలంగాణ-మద్దూరు**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి గ్రామాల్లో తిరగాలని బిఆర్ఎస్ పార్టీ దూల్మిట్ట మండల నాయకులు, ముదిరాజ్ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి సాగర్ ముదిరాజ్, అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు పేద ప్రజలకు 6 గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చాక అవి అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లోకి వెళ్ళేందుకు ఎలాంటి దారులు లేకపోవడంతో బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు చెప్పుకొని గ్రామాల్లో తిరుగుతున్నారన్నారు.

## జాలపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నవతెలంగాణ-మద్దూరు**



దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత వెంకన్న, ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరి కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోల సాయిలు, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, జిల్లా నాయకులు నారోజు శ్రీనివాస్, సి సి నర్సింలు, గ్రామైక్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

**నవతెలంగాణ-చిన్నకోడూరు**



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులు ప్రభుత్వం కల్పిస్తుందని మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగార్జున్ రెడ్డి అన్నారు. బుధవారం రామునిపట్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ఇంటింటా విద్యార్థుల అడ్మిషన్ కోసం ఉపాధ్యాయులు తిరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి బడి ఈడుకొచ్చిన పిల్లలను మన గ్రామంలోని పాఠశాలకి పంపించాలని కోరినట్లు తెలిపారు. మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తామని, మన గ్రామంలోనే అన్ని వసతులతో పాఠశాల ఉందని, మేము మీ పిల్లలకు మంచి విద్యను అందించకపోతే మమ్మల్ని నిలదీయండని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. గ్రామంలోని పెద్దలందరూ మన ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## సిడబ్ల్యుసి సమావేశంలో పాల్గొన్న గజ్వేల్ నేతలు

**నవతెలంగాణ- గజ్వేల్**



అహ్మదాబాద్‌లో నిర్వహిస్తున్న సి డబ్ల్యూ సి సమావేశంలో గజ్వేల్ కు చెందిన పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్రావు, గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్ రావు, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ ప్రశాంత్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బాబా, నాయకులు భూమిరెడ్డి హనుమంత రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై ఈ సమావేశంలో చర్చించినట్లు ఆయన చెప్పారు.

## పేదల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

**ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి**

**నవతెలంగాణ-గజ్వేల్**



పేదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ చెందిన రాములుకు. రూ60.00, మన్నే రాజేష్ కు 12500 సీఎం ఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శాసనమండలి సమావేశంలో సీఎం సహాయనిధి పెంచాలని సభ దృష్టికి తీసుకుపోయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ నిమ్మ రమేష్ పాల్గొన్నారు.

## పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**నవతెలంగాణ-చేర్యాల**



చేర్యాల పట్టణ కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు అందజేశారు. చెక్కులు అందుకున్న వారిలో చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన గుడాల లింగయ్య గౌడ్ రూ. 29వేలు, గౌరాయపల్లి గ్రామానికి చెందిన ఇంద్ర చంద్రశేఖర్ రూ.45 వేలు, బొచ్చు కల్పన 45 వేలు,వేచరేణి గ్రామ శివారు ఎల్లదాసు నగర్ నూనె బుచ్చమ్మ రూ.34 వేలు అందుకున్న వారిలో ఉన్నారు. ఈకార్యక్రమంలో ఎండీ. ఖాజా, ఒగ్గు మల్లేశం,మాజీ కౌన్సిలర్ చెవిటి లింగం, వెలుగల దుర్గయ్య, కాటం మల్లేశం, పర్శరాములు గౌడ్, శ్రీశైలం పాల్గొన్నారు.

## ఘనంగా రాములోరి రథోత్సవం

**నవతెలంగాణ-కొండపాక**



శ్రీరామ నవమి వేడుకలలో భాగంగా కుకునూర్ పల్లి మండల కేంద్రంలో శ్రీ సీతా సమేత శ్రీరామచంద్రమూర్తి బుధవారం గరుడా సేవా రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి స్వామివారి గరుడ సేవ రథోత్సవాన్ని ప్రారంభించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. రథోత్సవంలో భాగంగా ఉత్సవమూర్తులను గ్రామ పుర వీధుల్లో ఊరేగించారు. స్వామివారిని రథంపై ప్రతిష్ఠించి, భక్తులు భజనలు, సంకీర్తనలు చేస్తూ గ్రామంలో స్వామివారిని ఊరేగించారు. ఇస్కాన్ టెంపుల్ వారి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం, మహిళాలు కోలాటం ఆడుతూ నృత్యాలు చేశారు. భక్తులు రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మాజీ సర్పంచ్ బోడపట్ల ఐలం శివ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ రథోత్సవంలో మాజీ సర్పంచ్ కాసం నవీన్ , పోల్కంపల్లి జయంతి, పిఆన్ఆర్ ట్రస్ట్ అధినేత పోల్కంపల్లి నరేందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పిష్క అమరెందర్, మాజీ ఎంపిటిసి ఇండ్ల కనకయ్య , వివిధ పార్టీ ల నాయకులు మల్లం అయిలయ్య, కొంతం కర్ణకర్ తదితరులు పాల్గొన్నారు

## పేద యువతి పెళ్లికి పుస్తె మట్టెలు అందజేత

**నవతెలంగాణ-దుబ్బాక**



దుబ్బాక మండలం పోతారంలో పేద దంపతులైన రుద్రారం రేఖ - లింగం ల కుమార్తె మాధవి వివాహానికి గాను కాంగ్రెస్ జిల్లా నాయకులు సల్కం మల్లేశం యాదవ్ బుధవారం పుస్తె మట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సుద్దాల రాజు, ఎండీ.మసూర్, రాములు, బాలెశ్ఖు, బాల్ రెడ్డి పలువురున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నవతెలంగాణ-దుబ్బాక :** విద్యుత్ సరఫరాలో గురువారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు అంతరాయం కలుగుతుందని విద్యుత్తు ఏడీఈ సీహెచ్.గంగాధర్ తెలిపారు. విద్యుత్ వైర్ల కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు ఎల్సీ ఇవ్వడం జరుగుతుందన్నారు. దుబ్బాక పట్టణంలోని 11 కేవీ ఫీడర్ పరిధిలో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం, ఎస్సీ కాలనీ, రేపల్లెవాడ, మిల్క్ డైరీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**నవతెలంగాణ-దుబ్బాక**

దుబ్బాక మండలం హబ్సిపూర్‌లో (డీఆర్ డీఏ ఆధ్వర్యంలో), మున్సిపల్ పరిధిలోని చేర్వాపూర్, చెల్లాపూర్ వార్డుల్లో (మెప్మా ఆధ్వర్యంలో), దుబ్బాకలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో (పీఏసీఎస్ ఆధ్వర్యంలో) ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు.ఎమ్మెల్యే వెంట పీఏసీఎస్ చైర్మన్ షేర్ల కైలాష్,మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి,మెప్మా సీవో రేణుక,ఏపీఎం కృష్ణారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ గన్నే వనిత భూమిరెడ్డి,బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జీ.ఎల్లారెడ్డి,పలువురు బీఆర్ఎస్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-సిద్దిపేటరూరల్**

పండించిన ప్రతి గింజను తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజలు హరికృష్ణ అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలం చిన్నగుండవెళ్లి గ్రామం లో ఆయన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయా శాఖల అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఆయనతో పాటు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బుచ్చి రెడ్డి, మాజీ సర్పంచ్ సదాశివ రెడ్డి, నాయకులు మల్లారెడ్డి లు ఇరుకొడు, తొర్నాల, బుస్సాపూర్, పుల్లూరు, సీతారాం పల్లి, చింతమడక గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం



అని వడ్ల కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు మైపాల్ రెడ్డి, పద్మా రెడ్డి, మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి, సీసీ లు పాచిమడ్ల రాజయ్య, రాజమల్లయ్య, సంధ్య, భాగ్య తదితరులు పాల్గొన్నారు..

**మిట్టపల్లిలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో**

**నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్**

రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని మిట్టపల్లి పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్ యాదవ్ అన్నారు.





బుధవారం మిట్టపల్లిలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన ధాన్యమును దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందన్నారు. ధాన్యంలో పొలాల వద్దనే ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రంకు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దుర్గారెడ్డి, బిఎసిఎస్ డైరెక్టర్లు, నాయకులు పయ్యావుల రాములు, అంకుశావళి, బాలకృష్ణారెడ్డి, చింతల సంతోష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## జీవో 21 ద్వారా అన్యాయం జరుగుతుంది

**నవతెలంగాణ-సిద్దిపేట**

జీవో 21 ద్వారా తమకు అన్యాయం జరుగుతుందని సిద్దిపేటలోని యూనివర్సిటీ పీజీ కళాశాల (ఓయూ)లో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్ట్‌టైమ్ అధ్యాపకులు తక్కువ జీతానికి పనిచేస్తున్నారని, శాశ్వత నియామకాల కోసం విడుదల చేసిన జి.ఓ. నంబర్ 21లోని పార్ట్‌టైమ్ అధ్యాపకుల సేవకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఉన్నత విద్యా కమిషన్ అన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా నెలకు రూ. 50వేల కన్సాలిడేటెడ్ జీతం ఇస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే నిలబెట్టుకోవాలని, పార్ట్‌టైమ్ అధ్యాపకులను కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా అప్‌గ్రేడ్ చేసి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.



సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీరికి కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకులు డాక్టర్ రమేష్, డాక్టర్ సౌజన్య కుమార్, డాక్టర్ ఛత్రపతి, డాక్టర్ శ్రీహరి, రాజేందర్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల పార్ట్‌టైమ్ అధ్యాపకులు డాక్టర్ సౌందర్య, స్వాతి, షంషాద్ అలీ, అశోక్, డాక్టర్ రత్నాకర చారి, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమగ్రతలను దెబ్బతీస్తున్న మోడీ

**గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి**

**నవతెలంగాణ-గజ్వేల్**

దేశంలో విభజన వాదాన్ని పెంచి పోషిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి విమర్శించారు. బుధవారం గజ్వేల్‌లో సంవిధాన్ పాదయాత్ర చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య హక్కులు, రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తున్న ఆర్ఎస్ఎస్ వారసులకు బుద్ధి చెప్పాలని, రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, దేశానికి స్వాతంత్రం తెచ్చిన పూజ్య మహాత్మా గాంధీని కూడా వారు విడిచిపెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పూజ్య మహాత్మా గాంధీ చిత్రపటాలను ర్యాలీలో ప్రదర్శించి అనంతరం రాజ్యాంగాన్ని



పరిరక్షించుకుందామని ప్రతిజ్ఞ చేశారు. మైనార్టీ సెల్ జిల్లా కాంగ్రెస్ నేత సమీర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ అంక్షారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, యాదగిరి, డాక్టర్ వహీద్, నర్సింహ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొనగారి రాజు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించిన సీడీపీఓ

**నవతెలంగాణ-చేర్యాల**

గర్భిణీ స్త్రీలకు మొదటి వెయ్యి రోజులపై ఐసీడీఎస్ సీడీపీఓ రమాదేవి అవగాహన కల్పించారు. పోషణ పాక్షాడలో భాగంగా 2వ రోజు బుధవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని 6వ అంగన్వాడీ సెంటర్‌లో గర్భిణీ స్త్రీలకు మొదటి వెయ్యి రోజులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీఓ రమాదేవి హాజరై మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన పౌష్టికాహారం, ఒక స్త్రీ తాను గర్భిణీ అని తెలిసిన నుంచి తనకు పుట్టిన బిడ్డ 2 సంవత్సరాల వయసు వచ్చే సమయాన్ని మొదటి వెయ్యి రోజులు అని పిలుస్తారని తెలిపారు. గర్భిణీ సమయంలో తీసుకోవలసిన పౌష్టికాహారం వ్యక్తిగత పరిశుభ్రత గూర్చి వివరించారు. అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న ఒక పూట సంపూర్ణ



పౌష్టికహారాన్ని అర్హులైన లబ్ధిదారులు అందరూ వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ నాగమణి, అంగన్వాడీ టీచర్లు తాటిపాముల కృష్ణవేణి,గుడాల శోభ, రేణుక, ఆశా వర్కర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ పక్కాగా ఉండాలి

**మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్**

**నవతెలంగాణ-సిద్దిపేట**

రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ పక్కాగా ఉండాలనీ మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ మున్సిపల్ ఉద్యోగులకు సూచించారు. బుధవారం రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుల స్వీకరణ, సమాచార కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంను సద్వినియోగం చేసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు స్వయం ఉపాధి కోసం రూ. 50,000 నుంచి గరిష్టంగా 4 లక్షల వరకు రాయితీతో కూడిన రుణాలను అందించడానికి ప్రభుత్వం పథకాన్ని రూపొందించిందన్నారు. ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు చివరి అవకాశం



ఉందని, రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు సరైన పత్రాలను పురపాలక సంఘంలో ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుల స్వీకరణ, సమాచార కేంద్రంలో అందజేయాలన్నారు. ఏవైనా సందేహాలు, సమాచారం అవసరం ఉన్నట్లయితే సమాచార కేంద్రంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు వెంట సాయి కృష్ణ, రమ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను అందజేయాలి

**నవతెలంగాణ-మద్దూరు**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం అందించే రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు దరఖాస్తు ఫారాలను మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 14వ తేదీ లోపు అందజేయాలని ఎంపీడీవో రామ్మోహన్ కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కోసం మండలంలోని 10 గ్రామాలలో ఇప్పటివరకు 600 మంది ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారని మండల పరిషత్ కార్యాలయంలో 300 మంది మాత్రమే దరఖాస్తు ఫారాలను అందజేశారని ఆయన తెలిపారు. ఈ నెల 14వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు దరఖాస్తు ఫారాలను మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు.

## బసవేశ్వర జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**నవతెలంగాణ-సిద్దిపేట**



వీర శైవ సమాజం ఆరాధ్య దైవం బసవేశ్వర స్వామి జయంతిని ఈ నెల 30న నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శివప్ప తెలిపారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వీరశైవ సమాజం నాయకులు మాట్లాడారు. బసవేశ్వర స్వామి జయంతినీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేసి, ఆయన జయంతిని అధికారికంగా జరపాలని కోరారు. బసవేశ్వర స్వామి జయంతినీ కుల, మత సంబంధం లేకుండా అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల బద్రప్ప, ప్రశాంత్, నాగరాజు, యాదగిరి, శివకుమార్, వీరేశం, రాజమౌళి, శివలింగం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం



**నవతెలంగాణ-మద్దూరు**

మద్దూరు మండలంలోని ధర్మారం, గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేక మల్లేశం, ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కోఆర్డినేటర్ ఆలేటి సిద్ధిరాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం పట్ల అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఏఐసిసి పిలుపుమేరకు గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, జిల్లా నాయకులు బోయిని శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు మనోహర్, నాయకులు కనక చంద్రం, రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొంగురం శేఖర్ రెడ్డి, ఎఫ్ఎం షౌకత్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం గ్రామపంచాయతీని సందర్శించిన డిఎల్పిఓ



**నవతెలంగాణ-మద్దూరు**

మండలంలోని ధర్మారం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని హుస్నాబాద్ డిఎల్పిఓ వెంకటేశ్వర్లు, బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నర్సరీని, డంపింగ్ షెడ్, ను పరిశీలించిన అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీఓ వీర రాజు, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్లయ్య, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నవతెలంగాణ-మద్దూరు**

ఎన్ ఎస్ యు ఐ 55వ ఆవిర్భావ దినోత్సవాన్ని దూల్మిట్ట మండల కేంద్రంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు నాచగోని రితేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేతా వెంకన్న, జనగామ జిల్లా ఆర్టిఏ మెంబర్ అభిగౌడ్, మాజీ జెడ్పిటిసి గిరికొండల్ రెడ్డి, మండల అధ్యక్షులు కోల సాయిలు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

**కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**క్వింటాల్ వరిధాన్యానికి రూ.2320,సన్నరకానికి రూ.500 అదనం**

**నవతెలంగాణ-బెజ్జంకి**

ప్రభుత్వాదేశానుసారం ఐకేపీ,పీఏసీఎస్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని..రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్,అయా గ్రామాల్లో ఐకేపీ,పీఏసీఎస్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఏఎంసీ చైర్మన్ పులి క్రిష్ణ,పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు శరత్ రావు,డైరెక్టర్లు,సిబ్బందితో కలసి ప్రారంభోత్సవం చేశారు.కొనుగోలు కేంద్రాల్లో క్వింటాల్ వరిధాన్యానికి రూ.2320 మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని.. ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో రూ.500 బోనస్ అందజేస్తూ సన్న రకం వరిధాన్యం కొనుగోలు చేస్తారని ఎమ్మెల్యే అన్నారు.ఏఓ సంతోష్,ఏపీఎం నర్సయ్య,ఆలయ చైర్మన్ జెల్లా ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నాకర్ రెడ్డి,ఒగ్గు దామోదర్,వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,బైరి సంతోష్,ఏఈఓలు, రైతులు హాజరయ్యారు.

**సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ..**

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అయా గ్రామాల్లోని బాధితులకు,లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్,కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు.సుమారు 46 మంది లబ్ధిదారులకు రూ.14,14,500 విలువైన చెక్కులు పంపిణీ చేసినట్టు తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఎంకాంగ్రెడీఓ ప్రవీన్,మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## బిజెపి పార్టీ కుట్రలను ప్రజలు తరిమికొట్టాలి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గిరి కొండల్ రెడ్డి**

**నవతెలంగాణ-మద్దూరు :** భారతదేశంలో భారత రాజ్యాంగం పట్ల బిజెపి అనుసరిస్తున్న కుట్రలను ప్రజలు తరిమికొట్టాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మద్దూరు మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి అన్నారు, ఈ సందర్భంగా దూల్మిట్ట, మండలంలోని జాలపల్లి, తోర్నాల, గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దూల్మిట్ట మండల ఇంచార్జ్ శివరాత్రి కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం గ్రామాలలో ర్యాలీలు నిర్వహించి గ్రామాలలోని ప్రజలకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. అనంతరం కొండల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భారత రాజ్యాంగం పట్ల ఎప్పుడు నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోడీ, కుట్ర చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇప్పటికైనా భారత రాజ్యాంగం పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని మార్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోల సాయిలు, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు చేట్కూరి కమలాకర్ యాదవ్, మాజీ సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్, జిల్లా నాయకులు నారోజు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



### పర్యావరణ విధ్వంసం@HCU

నేను.. అరణ్యా..
ఇది పురోగమనమా..
లేక తిరోగమనమా..
గమ్యమెదురవని గమనమా ఇది..
ఎండ మావులను భ్రమపడి
ఎడారిని ఆహ్వానించావు..
కాటివరకు నడిచే తోడొదులుకున్నావు..
నా ఊపిరే నీకు ఆయువయ్యింది..
నా ఓరిమే నీకు శాపమయ్యింది..
విద్దె మిద్దె నీడ చీకటయ్యింది..
రక్కస దాడికి రెక్క ముడిచి
దుప్పి కూర్మము పరుగు తీసింది..
మృగము దాడికి మధుర
మయూరి ఘోష నీకు మూగబోయింది..
మనిషి వేటుకు జీవము నిర్జీవమయ్యింది..
అమ్మతనాన్ని అమ్ముకున్నావు..
పరివారమనుకుంటే ప్రళయాన్ని కోరావు..
అభివృద్దే నీకు ఆపదయ్యింది..
నా ప్రాణమే నీకు ప్రాపకమవనుంది..



- నిఖిల్ స్టాలిన్

8688064238

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**నవతెలంగాణ-చేర్యాల**

చేర్యాల పట్టణ కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు బీసీ సంక్షేమ,రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సహకారంతో మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చేర్యాల మాజీ జెడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు బుధవారం అందజేశారు. చేర్యాల పట్టణ కేంద్రానికి చెందిన గుడాల లింగయ్య గౌడ్‌కు రూ.29వేలు, గౌరాయపల్లి గ్రామానికి చెందిన ఇంద్ర చంద్రశేఖర్‌కు రూ.45 వేలు, బొచ్చు కల్పనకు రూ.45 వేలు, వేచరేణి గ్రామ శివారు ఎల్లదాసు నగర్ నూనె బుచ్చమ్మ రూ.34 వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ. ఖాజా, ఒగ్గు మల్లేశం,మాజీ కౌన్సిలర్ చెవిటి లింగం, వెలుగల దుర్గయ్య, కాటం మల్లేశం, పర్శరాములు గౌడ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**నవతెలంగాణ-సిద్ధిపేట**

నారాయణరావుపేట మండలం గోపులాపూర్ గ్రామానికి చెందిన భుస్సవేనీ మౌనిక అనారోగ్యంతో ఆపరేషన్ చేయించకోగా.. మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి ఈ విషయాన్ని బాధితురాలి కుటుంబ సభ్యులు తీసుకెళ్లారు. దాంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చెక్ మంజూరు చేయించగా, మంత్రి ఆదేశాల మేరకు డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్, కౌన్సలర్ రియాజ్ చెక్కును బుధవారం ఆమెకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేదల ఆరోగ్యం విషయంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్‌జిల్లా కార్యదర్శి రాజయ్య, నాయకులు చేల్లోజు కనకాచారి పాల్గొన్నారు.

## పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**నవతెలంగాణ-సిద్దిపేట**

అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాలను బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఐదో వార్డ్ కౌన్సిలర్ అన్నగోని వినోద్ గౌడ్ కోరారు. పోషణ పక్షం ఉత్సవాల్లో భాగంగా వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిడ్డ పుట్టగానే తల్లి ముర్రిపాలు తాగించాలని, ప్రతీ రోజు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. అదేవిధంగా చిన్నారులకు టీకాలు వేయించాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వప్న, అంగన్వాడీ టీచర్లు స్వప్న, చంద్రకళ, జ్యోతి, ఆయాలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి



**నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్**

రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని మిట్టపల్లి పిఏసిఎస్ ఛైర్మన్ చింతల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం మిట్టపల్లిలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ధాన్యంలో పొలాల వద్దనే ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రంకు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్, పీఏసీఎస్ వైస్ ఛైర్మెన్ దుర్గారెడ్డి, బిఎసిఎస్ డైరెక్టర్లు, నాయకులు పయ్యావుల రాములు, అంకుశావళి, బాలకృష్ణారెడ్డి, చింతల సంతోష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## పేద యువతి పెండ్లికి పుస్తెమెట్టెలు అందజేత



**నవతెలంగాణ-దుబ్బాక**

మండలంలోని పోతారానికి చెందిన పేద దంపతులు రుద్రారం రేఖ, లింగంల కుమార్తె మాధవి వివాహానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు సల్కం మల్లేశం యాదవ్ పుస్తెమెట్టెలను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుద్దాల రాజు, ఎండీ.మసూర్, రాములు, బాలెశ్శు, బాల్ రెడ్డి పలువురున్నారు.

## ఆలయానికి ఆర్థిక సాయం



**నవతెలంగాణ-సిద్దిపేట**

గొట్టమిట్ట శ్రీ వరసిద్ద లింగేశ్వర దేవస్థానం పునఃనిర్మాణం కోసం మహంకాళి నాగరాణి నవీన్‌కుమార్ రూ.15,116 అందించినట్లు ఆలయ కమిటీ సభ్యులు రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ పునర్నిర్మాణ కోసం సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు.

## పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి



**నవతెలంగాణ-మద్దూరు**

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఐ(ఎం) మద్దూరు మండల కార్యదర్శి ఎండి షఫీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడు తూ.. కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్‌పై రూ.50 పెంచడం దుర్మార్గమ న్నారు. పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెల్లరేషన్‌కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికి సబ్సిడీపై గ్యాస్‌ను అందించాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**నవతెలంగాణ-మర్కుక్**

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన పిట్ల సాయిలు(40) అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలిసి మర్కుక్ మాజీ ఎంపీపీ పాండు గౌడ్, బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్‌లు బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట పాములపర్తి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్ల మహేష్, ఉప్పరి యాదగిరి, జుట్టు సుధాకర్, బోయిని కరుణాకర్, చిన్నబోయిని లక్ష్మన్, చెక్కల నర్సింలు, కొట్టాల మహేష్ తదితరులున్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు



**నవతెలంగాణ-చిన్నకోడూర్**

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో నే ధాన్యాన్ని అమ్ముకోవాలని అల్లిపూర్ సొసైటీ ఛైర్మన్ సదానందం అన్నారు. మండల పరిధిలోని చౌడారం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ రైతు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలయ్య, నాయకులు భూమిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వ్యవసాయ అధికారి, పీఏసీఎస్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి



**నవతెలంగాణ-చిన్నకోడూర్**

ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని.. కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని గంగాపూర్ సొసైటీ ఛైర్మన్ ముల్కల కనకరాజు సూచి ంచారు. చెర్లంకిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఛైర్మెన్ కనకరాజు కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్ కోరారు. బీసీ సెల్ జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్ కుమార్, మాజీ ఎంపీటీసీ గంగా సరిత, ఏఈఓ శిరీష, గ్రామపంచాయతీ కార్యదర్శి గీతాంజలి, రైతులు పాల్గొన్నారు.

## మిరుదొడ్డిలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్



**నవతెలంగాణ-మెదక్‌డెస్క్**

జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ అభియాన్ పాదయాత్రను కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరుదొడ్డి మండలంలో బుధవారం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ దుబ్బాక ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ ఆర్ఎస్ఎస్‌తో కలిసి రాజ్యాంగాన్ని తొలగించే ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. బీజేపీ రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, ప్రజాస్వామ్య విలువలను, ప్రజల హక్కులను కాలరాస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ పరిరక్షణ కట్టుబడి పోరాటం మొదలు పెట్టిందన్నారు. అనంతరం సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మిర్‌దొడ్డి మండల అధ్యక్షుడు మద్దెల రాజేశం, మాజీ ఎంపీపీ గజ్జల సాయిలు, కిష్టయ్య చెన్నై భూపాల్ గౌడ్, హర్షద్ జాంగిర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- దళారులను నమ్మి మోసపోవద్దు
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**నవతెలంగాణ-మెదక్‌డెస్క్**

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం విక్రయించాలన్నారు. దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. ఏ గ్రేడుకు రూ.2320, సాధారణం రకానికి రూ.2300 మద్దతు ధరను ప్రభుత్వం ఇస్తున్నదనాన్రు. సన్న వరి ధాన్యానికి అదనంగా క్వింటాకు రూ.500 రూపాయల బోనస్ అందిస్తున్నదన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఐకెపి కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలను కల్పించాలన్నారు. నీరు నీడ తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఉదయశ్రీ ,ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఏపిఎం డాకయ్య, ఏఈఓ రేఖ, పంచాయతీ కార్యదర్శి తులసి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వల్లాల సత్యనారాయణ, సుకురి లింగం తదితరులు పాల్గొన్నారు.

**పంట పొలాలకు త్వరలోనే నీరు అందిస్తాం**

రైతులకు త్వరలోనే సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి రైతులకు తెలిపారు. కాగా అంతకు ముందు 'మాకు జర మరో పంటకైనా నీరు కావాలి' అని రైతులు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. దానికి ఆయన స్పందిస్తూ.. నెల రోజుల్లోపు పైప్ లైన్ ద్వారా నీరును రైతుల పంట పొలాలకు అందిస్తామని హామీ ఇచ్చారు. వెంటనే అధికారతో మాట్లాడి పనులు పూర్తి చేస్తానన్నారు.

## దరఖాస్తుల స్వీకరణ పక్కాగా ఉండాలి



**నవతెలంగాణ-సిద్ధిపేట**

రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ పక్కాగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ ఆశిత్ కుమార్ మున్సిపల్ ఉద్యోగులకు సూచించారు. రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుల స్వీకరణ మరియు సమాచార కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు స్వయం ఉపాధి కోసం రూ.50,000 నుంచి గరిష్టంగా రూ.4 లక్షల వరకు రాయితీతో కూడిన రుణాలను అందించడానికి ప్రభుత్వం పథకాన్ని రూపొందించిందన్నారు. ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు చివరి అవకాశం ఉందన్నారు. దరఖాస్తుదారులు సరైన పత్రాలను పురపాలక సంఘంలో ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుల స్వీకరణ, సమాచార కేంద్రంలో అందజేయాలన్నారు. ఏవైనా సందేహాలు, సమాచారం అవసరం ఉన్నట్లయితే సమాచార కేంద్రంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ ఉద్యోగులు వెంట సాయికృష్ణ, రమ్య జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను ఆశ్రయించొద్దు



**నవతెలంగాణ-నంగునూరు**

దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ ఛైర్మెన్లు కోల రమేశ్‌గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి సూచించారు. మండల పరిధిలోని సిద్దన్నపేట, నంగునూరు, జేపీ తండా, దర్గపల్లి, బద్దిపడగ, నాగరాజుపల్లి, ఖానాపూర్, మైసంపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యంను దళారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ క్వింటాలుకు రూ.2320, సాధారణ రకం రూ.2300 పొందాలని సూచించారు. రైతులు లాభపడేలా సొసైటీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాల్లో నంగునూరు తహశీల్దార్ జి.సరిత,రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ లింగం, ఏఈఓ సాయి వర్మ మాజీ సర్పంచ్ బిక్షపతి నాయక్, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, మాజీ ఎంపీటీసీ బెదురు తిరుపతి, సొసైటీ డైరెక్టర్లు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి



**నవతెలంగాణ-చేర్యాల**

రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కల్గించే బీజేపీ ప్రభుత్వానికి, బీజేపీ కి ప్రజలు బుద్ధి చెప్పాలని పీఏసీఎస్ ఛైర్మెన్ మెరుగు కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము రవి అన్నారు. జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాలతో బుధవారం జైబాపు.. జైభీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చుంచనకోట శుభాష్ గూడెం, నాగపూరి, గండి కుంట, దూదేకులపల్లి గ్రామాల్లో అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో పాలించే నేతలు ప్రజాస్వామ్య విలువలు పాటించడం లేదని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంటులో చేసిన వ్యాఖ్యలపై ప్రధాన మంత్రి మోదీ సమర్థించడం సిగ్గుచేటన్నారు.బీజేపీ కేంద్ర ప్రభుత్వం పట్ల ప్రజలు నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత పదేళ్లలో జరగని అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టితో సీసీ రోడ్లు, కడవేరుగు గ్రామ సమీపంలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ప్రతీ గ్రామానికి రానున్న రోజుల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమలో చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంపన్నులకు సబ్సిడీలు.. సామాన్యులపై భారాలు



**నవతెలంగాణ-దుబ్బాక**

కేంద్రంలోని మోడీ సర్కార్ బడా కార్పొరేట్ సంపన్నులకు లక్షల కోట్ల రుణాలను మాఫీ చేస్తూ అనేక సబ్సిడీలు కల్పిస్తున్నదని, పేదలపై మాత్రం నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతూ భారాన్ని మోపుతున్నదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.భాస్కర్ విమర్శించారు. సామాన్య ప్రజలు వంటింటి అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ పైన రూ.50 లు పెంచడాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుబ్బాక పట్టణ కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగకపోయినా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్లపై రూ.50 పెంచడం దుర్మార్గమన్నారు. అనేక రూపాల్లో సామాన్య ప్రజలపై పన్నులు విధిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోవు రోజుల్లో కేంద్రంలోని బీజేపీ సర్కార్‌కు గట్టి గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధపడుతున్నారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐఎం దుబ్బాక టౌన్ కార్యదర్శి కొంపల్లి భాస్కర్, నాయకులు సాజీద్,లక్ష్మీ నరసయ్య, రాజు, మహేష్, మల్లికార్జున్, మల్లేశం, రఫీ పలువురు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యంలో ఎలుక.. తినేదేట్లా

**సివిల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం..**



**నవతెలంగాణ-మర్కుక్**

పేదలు కూడా సన్న బియ్యం బువ్వ తినాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రేషన్ ద్వారా సన్న బియ్యం అందజేస్తున్న విషయం తెలిసిందే. అయితే మండల కేంద్రమైన మర్కుక్‌లో గల రేషన్ దుకాణంలో రేషన్ బియ్యంలో ఎలుక రావడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. గ్రామానికి చెందిన లబ్దిదారులు శాంతంగారి లక్ష్మి, తన కుమారుడు శివ రేషన్ షాపులో బియ్యం తీసుకుంటుండగా చనిపోయిన ఎలుక వచ్చింది. దాంతో బియ్యంలో ఎలుక వస్తే తినేదేలా అని వారు నిలదీశారు. కాగా సివిల్ అధికారుల నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనమని పలువురు విమర్శిస్తున్నారు.

## 'గ్రేడ్ -4 సెక్రటరీలుగా ప్రకటించండి'



**నవతెలంగాణ- దుబ్బాక**

నాలుగేళ్లు పూర్తయిన పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కేటగిరి నుంచి గ్రేడ్- 4 పంచాయతీ కార్యదర్శులుగా ప్రకటించాలని కోరుతూ బుధవారం సిద్ధిపేట జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరిమ అగ్రవాల్ ను టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్,కార్యదర్శి విక్రం రెడ్డి కలిసి వినతి పత్రం అందించడం జరిగిందని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు లింగంపల్లి మురళి తెలిపారు.వారికి సర్వీస్ ఎఫెక్ట్ డేట్ ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ను, జిల్లా పంచాయతీ అధికారిని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.వారి వెంట జిల్లా కార్యదర్శి వికాస్ రెడ్డి పలువురున్నారు.

## అవసరమైన ప్రతీచోట కొనుగోలు కేంద్రాలు పెట్టాలి

- ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి



**నవతెలంగాణ-గజ్వేల్**

అవసరమైన ప్రతీచోట ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి సూచించారు. ఫ్యాక్స్ ఛైరెన్ జేజాల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో గజ్వేల్ మార్కెట్‌యార్డు ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం కాగా, పండించిన ప్రతి పంటను కొనుగోలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా దళారులను ఆశ్రయించకుండా అన్నదాతలను ఆర్థికంగా బలోపేతం చేసే దృష్టిలో పెట్టుకొని గిట్టుబాటు ధర ఇవ్వడంతో పాటు సన్నధాన్యానికి రూ.500 బోనస్ అందజేస్తున్నట్లు తెలిపారు. వరి ధాన్యం మొదటి రకానికి రూ.2320, సాధారణ రకానికి రూ.2300 అందజేస్తున్నారని.. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వరిధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని, అకాల వర్షాలు పడుతున్నందున అన్నదాతలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి జాన్‌వెస్లీ, ఫ్యాక్స్ వైస్ ఛైరెన్ రవీందర్ రెడ్డి, ఫ్యాక్స్ సీఈవో బాల్ నర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, యాదగిరి, డాక్టర్ వహీద్, నర్సింహ రెడ్డి, నాయకులు నిమ్మ రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడేది లేదు



**నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్**

సస్పెక్ట్‌లపై హిస్టరీ షీట్స్ మెయిన్టైన్ చేస్తున్నామన్నామని, శాంతి భద్రతలకు, ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగేలాగా ప్రవర్తించొద్దని శాంతిభద్రతల పరిరక్షణలో రాజీపడేది లేదని హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్ అన్నారు. హుస్నాబాద్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ పరిధిలో ఉన్న కేడి, డిసి, రౌడీ సస్పెక్ట్‌లకు సత్ప్రవర్తన పై బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. కొన్ని ఏండ్ల నుంచి దొంగతనం ఇతర కేసుల్లో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చిన వారిపై హిస్టరీ షీట్స్ ఉన్న వారి యొక్క జీవన విధానం గురించి అడిగి తెలుసుకున్నామన్నారు. సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. నేర ప్రవృత్తి ప్రవర్తనను బట్టి హిస్టరీ షీట్స్ తొలగించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంచి ప్రవర్తనతో జీవించాలని తెలిపారు, కేడి, డిసి, రౌడీ, సస్పెక్ట్ లు సత్ప్రవర్తనతో ఉన్న వారికి పోలీసుల సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. చట్టాన్ని చేతిలోకి తీసుకొని తిరిగి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. నిరంతరం నిఘా కొనసాగుతుందని ఎటువంటి గొడవలు సృష్టించడం వ్యక్తులను రెచ్చగొట్టడం, గొడవలు, అల్లర్లు, ఆవాంచనీయ సంఘటనలకు పాల్పడితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. నేరస్తుల కదలికలపై పూర్తి నిఘా పెంచడం జరుగుతుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు, శాంతియుత వాతావరణానికి భంగం కలిగేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని సూచించారు. ఆన్లైన్ గేమ్స్ మరియు బెట్టింగ్ ఆడి జీవితాలు నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్, కోహెడ ఎస్ఐ అభిలాష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలి



**నవతెలంగాణ-మర్కుక్**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని జగదేవపూర్ పీఏసీఎస్ ఛైర్మెన్ అలేటు ఇంద్రసేనారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన మర్కుక్‌తో పాటు పాముల పర్తి, చేబర్తి, అంగడికిష్టాపూర్, ఎర్రవల్లి, వరదరా జపూర్, దామరకుంట గ్రామాల్లో పీఏసీఎస్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మాజీ జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం గౌడ్, మండల ఉపాధ్యక్షులు యాదగిరి, పత్తి నర్సింలుతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన పంటను దళారులకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. మొదటి రకానికి రూ. 2320, రెండవ గ్రేడ్ రకానికి రూ.2300 మద్దతు ధరను ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో తహసీల్దార్ ప్రవీణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ అశోక్, ఉప సర్పంచ్ స్వామి, సంజీవులు, వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు,రజనీకాంత్ , మీనాక్షి పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్, రైతులు శమ్మని రమేష్, ఓంకార్, నర్సింలు, ఆంజనేయులు, కుమార్, బాల్ నర్సయ్య ఆయా గ్రామాల రైతులు తదితరులున్నారు.

## బీసీల 42శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేయాలి



**నవతెలంగాణ-గజ్వేల్**

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీ మేరకు 42శాతం రిజర్వేషన్ బిల్లును వెంటనే పార్లమెంటులో ఆమోదింపచేయాలని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి అన్నారు. గజ్వేల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన సర్వాయి పాపన్న, పండగ సాయన్న, కొరవి కృష్ణస్వామిలనుస్ఫూర్తిగా తీసుకుందా మంన్నారు. జ్యోతిబాపూలే స్ఫూర్తితో బీసీలు సంఘటిత ఉద్యమాలకు సిద్ధమై హక్కులు సాధించుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. బీసీల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన సర్వాయి పాపన్న, పండగ సాయన్న, కొరివి కృష్ణ స్వామిల స్ఫూర్తితో ఉద్యమించి కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ మేరకు పార్లమెంటులో 42శాతం బిల్లు ఆమోదింప చేసే వరకు తెలంగాణ తెగింపును ప్రదర్శిస్తామన్నారు. ముఖ్యంగా ఈనెల 11వ తేదీలోపు సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ ఆవరణలో జ్యోతిబాపూలే విగ్రహ ప్రతిష్ఠ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అభివృద్ధికి అట్టడుగున నిలిచిన వెనుకబడిన వర్గాలు ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో ఉద్యమించి హక్కుల సాధనలో చారిత్రాత్మక నిర్ణ యాలను సొంతం చేసుకుందామని చెప్పారు. 2017లో బీసీలకు 37 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అసెం బ్లీలో బిల్లు ఆమోదింపజేసిన కేసీఆర్ చిత్తశుద్ధిని బీసీలు మర్చిపోవద్దని హితవు పలికారు. రాష్ట్రంలో బీసీలకు మళ్లీ అన్యాయం, అణచివేత జరుగుతుండడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను ఎంత మాత్రం సహించబోమని హెచ్చరించారు.

## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎల్లయ్య
- అంబేద్కర్ చౌరస్తాలో సిలిండర్‌తో నిరసన





**నవతెలంగాణ-గజ్వేల్/ మెదక్‌డెస్క్**

పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ తగ్గించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గజ్వేల్, కొండపాకలో బుధవారం నిరసనలు చేపట్టారు. గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తాలో గ్యాస్ సిలిండంతో ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్‌లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య, కొండపాకలో పార్టీ సభ్యులు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్ పై రూ.50.. పెట్రోల్ డీజిల్ పై రెండు రూపాయలు పెంచి పేద మధ్య తరగతి ప్రజలపై భారం వేయడం దారుణమని విమర్శించారు. గ్యాస్ ధరలపెంపు వల్ల దేశవ్యాప్తంగా రూ.7000 కోట్ల భారం, పెట్రోల్ డీజిల్ ధరల పెంపు వల్ల రూ.35 వేల కోట్ల భారం పడుతుందన్నారు. ఉజ్వల గ్యాస్ పథకం లబ్ధిదారులకు సాధారణ వినియోగదారులతో పాటు మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వంపై పెద్దభారం పడుతుందన్నారు. అంతర్జాతీయంగా మార్కెట్ క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినందున వినియోగదారులకు వంట గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించి ఆ ఫలితాలను అందించాలన్నారు. పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను ఉపసంహరించుకోవాలని.. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తేవాలని కోరారు. నిత్యావసర సరుకుల ధరల పై నియంత్రణ తెస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం అన్ని రకాల సరుకుల ధరలను వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్యాస్ ధరలను 130.57 శాతం పెంచడంతో పాటు సబ్సిడీ కూడా తగ్గించుకుంటు వచ్చిందన్నారు. కార్పొరేట్ల కంపెనీలకు లక్షల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తూ వినియోగదారులపై కోట్ల రూపాయల భారం వేస్తుందని విమర్శించారు పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే ఉపసహరించుకోవాలి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో గజ్వేల్‌లో సీపీఐ(ఎం) గజ్వేల్ మండల కార్యదర్శి సందీటి రంగారెడ్డి, నాయకులు బండ్ల స్వామి మొగోళ్ల రాజు, భాషయ్య, మరాఠీ ఐలయ్య, రాజులు, నర్సింలు, రమేష్, బిక్షపతి,మహేందర్, కొండపాకలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి అమ్ముల బాల నర్సయ్య, మండల కమిటి సభ్యులు ముడోజు కనకచారి, కొమురవెల్లి కనకయ్య, తటోజు రవీంద్ర చారి, సీఐటీయూ మండల కార్యదర్శి బర్మ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## మూల్యాంకన కేంద్రం పరిశీలన



**నవతెలంగాణ-సిద్దిపేట**

జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనంను పరిశీలించారు. ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా, జవాబు పత్రాలను సరిగా మూల్యాంకనం చేయాలని ఆమె సూచించారు. అలాగే మూల్యాంకన కేంద్రం వద్ద త్రాగునీరు ఇతర అన్ని సౌకర్యాలను సమకూర్చాలని డీఈఓ శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు.

# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

## మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 10 ఏప్రిల్ 2025 | www.navatelangana.com



## ప్రతిపాదనలు పంపండి.. నిధులు మంజూరు చేస్తాం

**జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి**

**నవతెలంగాణ-దుబ్బాక**

బీసీ గురుకుల పాఠశాలలో కావలసిన వసతులు, పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో ప్రతిపాదనలను పంపితే నిధులు మంజూరు చేస్తానని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి హామీ ఇచ్చారు. బుధవారం దుబ్బాక మండలం హబ్సీపూర్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల విద్యాలయాన్ని కలెక్టర్ మను చౌదరి ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులను,వంటగది, పప్పు ధాన్యాలు, కిరాణా సరుకులు, కూరగాయలను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యల పట్ల ఆరా తీశారు. శ్రద్ధగా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. తమకు నాలుగు అదనపు గదులు (డార్మెటరీ),డైనింగ్ హాల్,కిచెన్, కాంపౌండ్ వాల్ కావాలని ప్రిన్సిపాల్ గోపాల్ రెడ్డి కోరగా..పూర్తి వివరాలతో తనకు ప్రతిపాదనలు పంపిస్తే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. వారి వెంట ఎమ్మార్వో సంజీవ్ కుమార్, ఎంపీడీవో భాస్కర శర్మ ఎంఈఓ ప్రభుదాస్, డీటీ రవికుమార్, ఆర్ఐ నరేందర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం పలువురున్నారు.




## రమనీయంగా వెంకటేశ్వర రథోత్సవం



**నవతెలంగాణ-పాపన్నపేట**

మండల కేంద్రమైన పాపన్నపేటలో గుట్టపై వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయ జాతర మూడు రోజులపాటు కనుల పండుగగా కొనసాగింది. చివరి మూడవ రోజున మంగళవారం రాత్రి లంక దహనంతో పాటు రథోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. తాజా మాజీ సర్పంచ్‌లు గురుమూర్తి గౌడ్, కీర్తిశేషులు గజ వాడ లక్ష్మీనారాయణ. వారి కుమారులు రాజేశ్వర్ గుప్తాను. 18 పనిబాటల వారు వారి ఇంటికి వెళ్లి బొట్టు చెల్లించి డప్పు చప్పులతో జాతరకు తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, తూర్పు రాజారామ్, శ్రీనివాస్ గౌడ్. సుంకరి కృష్ణ, భూమా గౌడ్. కిషన్ రెడ్డి పాల్గొన్నారు.

## బియ్యం ఇస్తుంది కేంద్రం



**నవతెలంగాణ-నార్సింగి**

రేషన్ దుకాణాల వద్ద భారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటాన్ని ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని బీజేపీ సీనియర్ నాయకుడు యెన్నం లింగారెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో లింగా రెడ్డి మాట్లాడుతూ సన్నబియ్యం పంపిణీ చేస్తున్న రేషన్ దుకాణాలలో బియ్యం ఇస్తున్నది కేంద్ర ప్రభుత్వమేనన్నారు.

## జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కో ఆర్డినేటర్‌గా రాజా గౌడ్



**నవతెలంగాణ-నార్సింగి**

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ తలపెట్టిన జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి నార్సింగి మండల కో ఆర్డినేటర్‌గా కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూకంటి రాజా గౌడ్ నియామకమయ్యారు. జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

## జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ విజయవంతం చేయాలి



**నవతెలంగాణ- కౌడిపల్లి**

జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లూరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు వివిధ సెల్ అధ్యక్షులకు బ్లాక్ అధ్యక్షులకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఏఐసీసీ అదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసిసి అధ్యక్షులు ఆంజనేయ గౌడ్, నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి మండలంలోని వెల్మకనే కొటాల లింగంపల్లిలో జై బాబు, జై భీమ్, జై సమ్మిదాన్ కార్యక్రమం గురువారం మధ్యాహ్నం నాలుగు గంటలకు ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## దొంగతనం కేసులో జైలు శిక్ష, జరిమానా

**నవతెలంగాణ-నంగునూరు**

నంగునూరు మండలం గట్ల మల్యాల పెద్దమ్మ గుడిలో దొంగతనము చేసిన కేసులో నేరస్తుని కి ఒక సంవత్సరం సాధారణ జైలు శిక్ష, 500 రూపాయల జరిమానా పడిందని రాజ గోపాల్ పేట ఎస్సై అసీఫ్ తెలిపారు. కోహెడ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన బోదాసు యాదగిరి గత 8 నెలల క్రితం గట్ల మల్యాల గ్రామ శివారులో ఉన్న పెద్దమ్మ గుడిలో తాళం పగలగొట్టి 8 గ్రాముల బంగారు పుస్తెలు, రెండు గ్రాముల బంగారు ముక్కుపుడక, ఇత్తడి గంట మొత్తం విలువ 35 వేల రూపాయలు దొంగతనం చేసుకొని పారిపోయినాడు. కర్ణ కంటి రమేశ్ ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది. కేసు పరిశోధనలో భాగంగా యాదగిరి ని అరెస్టు చేసి బంగారు వస్తువులు రికవరీ చేసినట్లు తెలిపారు.నేరస్తున్ని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగింది. కేసు పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయడం జరిగింది. సిద్దిపేట అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి.తరాని కేసు విచారణ జరిపారు.నేరం రుజువైనందున 1 సంవత్సరం సాధారణ జైలు శిక్ష, 500 రూపాయల జరిమానా విధించారు. శిక్ష పడడానికి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తిరుపతి, రాజ గోపాల్ పేట ఎస్సై అసీఫ్, కోర్టు కానిస్టేబుళ్లు కరుణాకర్, నరేశ్, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి కీలక పాత్ర వహించారు.

## జాతరలో అవాంఛనీయానికి చోటు లేదు

**జాతర నిర్వహణ సమీక్షలో సీఐ శ్రీను హెచ్చరిక**

**పాత నేరస్తులను బైండోవర్ చేస్తామని సూచన**

**జాతర ఏర్పాట్ల పరిశీలన**



**నవతెలంగాణ-బెజ్జంకి**

మండల కేంద్రంలో నిర్వహించనున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టాలు శకటోత్సవం,రతోత్సవంలో ఎలాంటి అవాంఛనీయానికి చోటు లేదని..పోలీస్ శాఖ 360 కోణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసి పర్యవేక్షణ చేస్తుందని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను హెచ్చరించారు.బుధవారం మండల కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో సీఐ శ్రీను ఆలయ పాలక వర్గం సభ్యులు,వైద్య, అగ్నిమాపక,పారిశుధ్యం,విద్యుత్ అధికారులు,స్థానిక యువకులతో జాతర నిర్వహణపై సమీక్ష సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు.ప్రత్యేక సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పోలీస్ శాఖ జాతరను పర్యవేక్షిస్తారని..జాతర ప్రశాంత వాతావరణంలో జరిగేల పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు.గత పదేళ్ల క్రితం నుండి కేసులు నమోదై నేర చరిత్ర కలిగిన వ్యక్తుల జాబితాను పరిశీలించి నేడు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తామని సీఐ సూచించారు. భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆలయ పాలకవర్గం సభ్యులకు సీఐ తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు,దివ్యాంగుల దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు.అనంతరం గుట్టు చుట్టు పర్యవేక్షించి జాతర ఏర్పాట్లను సీఐ పరిశీలించారు.ఆలయ చైర్మన్ జెల్లా ప్రభాకర్,యువకులు హాజరయ్యారు.

## బూరుగుపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ



**నవతెలంగాణ-హవేలీ ఘనపూర్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల శ్రీనివాస్,డాక్టర్ రాములు, వెంకట్ రాములు, సిద్ధగిరి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సాయిబాబా, సిద్ధాగిరి గౌడ్, వెంకట్, బాబు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కొఠారి అరవింద్‌కు సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



**నవతెలంగాణ-చేగుంట**

మండలంలోని చిన్న శివునూరు గ్రామ వాసి కొఠారి అరవిందుకు రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, పిఎసిఎస్ చైర్మన్ మేకల పరమేష్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సెక్రటరీ శ్రీనివాస్, మహేష్, ముజామిల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్న బీజేపీ

**నవతెలంగాణ-దౌల్తాబాద్**



మండలంలోని గాజులపల్లి, దొమ్మాట ముత్యంపేట, సూరంపల్లి గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు ఆధ్వర్యంలో కొనసాగిన పాదయాత్రలో పాల్గొన్నారు ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌లను అవమాన పరచడం హేయనీయమన్నారు. బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ రాంపూర్ భాస్కర్, పార్టీ ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బండారు లాలు, కర్ణాల శ్రీనివాస్ కణుకయ్య నాయకులు దాశరథ రెడ్డి, మల్లారెడ్డి, మల్లేశం,వేణుగోపాల్ భద్రయ్య సూరంపల్లి ప్రవీణ్ పాల్గొన్నారు .

## ప్రతిభ కనబర్చిన శ్రీ చైతన్య విద్యార్థులు



**నవతెలంగాణ-మెదక్ డెస్క్**

తూప్రాన్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఐ ఎస్ టి ఎస్ ఓ లెవెల్ 2 పరీక్షలలో విజయ భేరీ మోగించారని ప్రిన్సిపల్ రామకృష్ణారావు తెలిపారు. ఈ ఫలితాలలో మొదటి బహుమతి ఎ. నిహల్, దీక్షిత్, ల్యాప్ టాప్ గెలుచుకున్నారని, ఎ.నిందితాసౌమ్య ట్యాబ్ గెలుచుకున్నట్లు తెలిపారు. 2వ బహుమతి కార్తీక్ గౌడ్, అభిజ్ఞ, 3వ బహుమతి అద్వై, జస్వంత్, శ్రీతన్, 4వ బహుమతి జె.సంవిత్ రెడ్డి, 5వ బహుమతి నైమిషా, నరుష్, సుహాస్ రెడ్డిలు గెలుచుకున్నారు. ఈ మేరకు విద్యార్థులను అభినందించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామకృష్ణారావు, డీన్ అశోక్, సి అండ్ ఐ ఇంచార్జి రాజేష్, ఉపాధ్యాయులు ప్రసాద్, శేఖర్, శ్రీధర్,షాహిన్, ప్రైమరీ ఇన్చార్జి కళావతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జగదాంబ దేవి మాత ఆలయ అభివృద్ధికి కృషి



**శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ పైడి శ్రీధర్ గుప్తా**

**నవతెలంగాణ-నర్సాపూర్**

మండల పరిధిలోని తుల్జారంపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీజగదాంబ దేవి మాత ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని శ్రీపాద ట్రస్ట్ చైర్మెన్ పైడి శ్రీధర్ గుప్తా అన్నారు. బుధవారం ఆలయ నిర్వాహకులకు రూ.51 వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బాబ్యా నాయక్, మాజీ సర్పంచ్ సామ్య నాయక్, ఆలయ పూజారి రాములు, ఉప సర్పంచ్ రెడ్యానాయక్, రూప్ సింగ్, అమ్ము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ఆర్థిక సాయం



**నవతెలంగాణ-చేగుంట**

చేగుంట పట్టణ కేంద్రానికి చెందిన గడ్డమీది స్వరూప అనారోగ్యంతో మరణించింది. ఈ విషయం తెలుసుకున్న ప్రజా సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించి స్వరూప మరణించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.3 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ కట్ట శ్రీనివాస్, సత్యనారాయణ నరేందర్ చిట్టమైన సత్యనారాయణ, నరేందర్, స్వామి పాల్గొన్నారు.

## గ్రామాలలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ యాత్రలు



**నవతెలంగాణ చిన్నకోడూరు**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం జై బాపు.. జై భీమ్. జై సంవిధాన్ నినాదంతో చిన్నకోడూరు మండల పరిధిలోని వీటిలాపూర్ గంగాపూర్ గ్రామాలలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కొనసాగింది. జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ నినాదాలతో మారుమోగింది ఈ పాదయాత్ర లో చిన్నకోడూరు మండలానికి చెందిన కార్యకర్తలు పాల్గొని రాజ్యాంగ పరిరక్షణ అంబేద్కర్ గారి ఆశయాలు మహాత్మా గాంధీ గారి అహింస పద్ధతులను పాటిస్తూ గ్రామాలలో లో వివరిస్తూ పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులతో పాటు మండలప్రజలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.



**నవతెలంగాణ-దౌల్తాబాద్**

దౌల్తాబాద్ మండలం గాజులపల్లి నుంచి దొమ్మాట. ముత్యంపేట. సూరంపల్లి వరకు గురువారం జై బాపు.. జై భీమ్. జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ పాదయాత్రలో.దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మండలం పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానపరచడం అంటే యావత్ మన దేశాన్ని అవమానపరిచినట్లేనన్నారు. అనంతరం దౌల్తాబాద్ మండల కేంద్ర పరిధిలోని సీఎంఆర్ఎఫ్ లబ్దిదారుకలు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ అధ్యక్షులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



## అవగాహనతో 'కనువిప్పు'కలగాలి



**-దేవక్కపల్లిలో నేరాలపై పోలీస్ కళాజాత బృందం ప్రదర్శన**

నవతెలంగాణ-బెజ్జంకి

మూఢనమ్మకాలు,సైబర్ నేరాలు,రోడ్డు నిబంధనలపై పోలీస్ శాఖ కళాజాత బృందం కల్పిస్తున్న ప్రదర్శన వల్ల ప్రజలు చైతన్యవంతులై'కనువిప్పు'కలగాలని పోలీస్ కళాజాత బృందం సభ్యులు సూచించారు. బుధవారం మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సీపీ ఆదేశానుసారం పోలీస్ కళాజాత బృందం సభ్యులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు,సైబర్ నేరాలు,లైంగిక వేధింపులు, నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పోలీసులు పాల్గొన్నారు.

## సమాజ సేవను అలవర్చుకోవాలి



**నవతెలంగాణ-చిన్నకోడూరు**

సమాజంలో సేవను అలవర్చుకున్నప్పుడే అత్యున్నతమైన స్థాయికి ఎదుగవచ్చని పశుసంవర్ధక శాఖ ప్రిన్సిపల్ పరశురాం అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాచాపూర్ గ్రామంలో పి వి నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం, పశు సంవర్ధక పాలిటెక్నిక్ కళాశాల, చంద్లపూర్ వారి ఆధ్వర్యంలో, పశు సంవర్తక శాఖ వారి సహకారంతో జాతీయ సేవా పథకంలో బాగంగా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో రెండువేల గొర్రె మేకలకు ఉచిత టీకాలు వేయడం జరిగిందని, 20 పశువులకు చూడి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. జాతీయ సేవా పథకం గురించి వివరిస్తూ విద్యార్థులు సమాజ సేవ లో ముందు వరుసలో ఉండాలన్నారు. విద్యార్థులు అంకితబావంతో శిబిరాల్లో పని చేయాలని సూచించారు. పశువులకు జీవాలకు వచ్చే వివిధ వ్యాధులు వాటి నివారణ చర్యలు, శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. జాతీయ సేవా కార్యక్రమాలను మీ గ్రామంలో వారం రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. . ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు, రైతులు, పశు సంవర్తక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో హాజరు శాతం పెంచాలి



**నవతెలంగాణ -నంగునూరు**

ఉపాధి హామీ పథకంలో కూలీల హాజరు శాతం పెంచాలని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి దేవికీ దేవి, డీఆర్డీఓ జయదేవ్ ఆర్యాలు సూచించారు. బుధవారం నంగునూరు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ లక్ష్మప్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పని చేసే చోట అన్ని రకాల వసతులను కల్పించాలని ఆదేశించారు.ఏప గ్రామాల్లో ఎంత వరకు హాజరు శాతం పెంచుతారని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**నవతెలంగాణ-రాయపోల్**



పోచమ్మ తల్లి దేవాలయం నూతనంగా నిర్మించి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలను అంగరంగ వైభవంగా ఆలయ కమిటీ నిర్వహిస్తున్నారు. చివరి రోజైన మూడవ రోజు బుధవారం ఉదయం 9:30 గంటలకు ఆవాహిక దేవతాపూజ, జపాసనం, గర్తసంస్కారం, ఉదయం 9:47 నిమిషాలకు యంత్ర ప్రాణ ప్రతిష్ట కళాన్యాగం, న్యాసహవనం, బలిప్రధానం, జయాదులు ధృక్ బలి, పూర్ణాహుతి, మంగళ హారతులు, తీర్థ ప్రసాదం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి బోనాలు తీయుట. పోతరాజుల విన్యాసాలతో కోలాహలంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లికి వారి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలందరూ పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు.

## గ్రామ గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**నవతెలంగాణ-కొమురవెల్లి**

కొమురవెల్లి గ్రామ గౌడ సంఘం నూతన కమిటీ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా బత్తిని యాదగిరి, గౌడ్ దొడ్ల విష్ణుమూర్తి గౌడ్, అధ్యక్షుడిగా తాళ్లపల్లి రాజు గౌడ్, ఉపాధ్యక్షులుగా ముత్యం పరుశురాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి శివలింగ రమేష్ గౌడ్, కోశాధికారిగా బత్తిని నర్సింలు గౌడ్, శివయ్య గౌడ్ కార్యదర్శులు గా నరేష్ గౌడ్ ముత్యం కరుణాకర్ గౌడ్, దొడ్ల చిన్నస్వామి గౌడ్, సలహాదారులుగా ముత్యం స్వామి గౌడ్, దొమ్మాట రమేష్ గౌడ్, గౌరవ సలహాదారులుగా బండ కింది బాల కనయ్య గౌడ్, దొడ్ల వెంకట స్వామి గౌడ్, కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ 42 మంది సభ్యులతో వేసుకున్న నూతన కమిటీ సంఘం అభివృద్ధికి పాటుపడతామని గౌడ సోదరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## బడుగు బలహీనుల ఆశాజ్యోతి అంబేద్కర్

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య**



**నవతెలంగాణ-అక్కన్నపేట**

బడుగు బలహీన వర్గాల బతుకులు మార్చేందుకే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రక్షణ కవచంగా రాజ్యాంగాన్ని రాస్తే, రాజ్యాంగాన్ని కాల రాస్తామని బీజేపీ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా చెప్పడాన్ని ఖండిస్తూ జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమాన్ని చేపట్టామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య అన్నారు. బుధవారం అక్కన్నపేట మండలంలోని గోవర్ధనగిరి, మల్చెరువుతండా, రేగొండ గ్రామాలలో ప్రతిజ్ఞ చేసి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గ ప్రజల బతుకులను మార్చేందుకే బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రాసి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు రిజర్వేషన్లు, సమాన హక్కులు కల్పించారన్నారు. బడుగు బలహీన వర్గ ప్రజల అభివృద్ధిని ఓర్వలేకే బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల పరిశీలకులు మహేందర్, మాజీ సర్పంచ్లు ముత్యాల సంజీవరెడ్డి, బద్దం రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాంద్రాల దాము, మార్కెట్ చైర్మన్లు బైకని శ్రీనివాస్, త్రిమూర్తి, మాజీ ఎంపీటీసీ భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐ సైదాకు భద్రాచల ప్రసాదం అందజేసిన రామకోటి రామరాజు



**-రామకోటి రామరాజు సేవలు అభినందనీయం సి.ఐ సైదా**

**నవతెలంగాణ-గజ్వేల్ రూరల్**

భద్రాచలం దేవస్థాన సీతారాముల కళ్యాణ ప్రసాదం శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు గజ్వేల్ సీఐ సైదాకు అందజేశారు. బుధవారం గజ్వేల్ స్టేషన్‌లో సిఐ సైదా ఇతర పోలీస్ శాఖ వారికి ప్రసాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సి.ఐ సైదా మాట్లాడుతూ భద్రాచలం సీతారాముల కల్యాణానికి తమ చేతుల మీదుగా గోటి తలంబ్రాలు భక్తితో ఓలిచి అందించామన్నారు. ఆ భద్రాచల రాముని ప్రసాదం పొందడం సంతోషంగా ఉందన్నారు. రామకోటి రామరాజు చేస్తున్న భక్తి సేవకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.